ఆంధ్ర పత్రిక చందా వివరం

	ఏజెంటుద్వారా రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
సాధారణ దినములలో ప్రచురణ	0-08	—
ఆదివారపు పత్రిక	0-13	—
ఒక నెల	2-65	2-75
3 నెలలు (ముందుగా చెల్లించిన వారికి)	7-75	8-00
6 నెలలు "	15-50	16-00
ఒక సంవత్సరం "	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 55

మంగళవారం 26-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు



లావోస్ స్థితి: కీలక పట్టణం కమ్యూనిస్టులవశం

పాథెట్ లావో లవిజృంభణ: ముఆంగ్ కెయుంగ్ నుంచి ప్రభుత్వ సేనల ఖాళీ

వియంతియాన్, మే 25 :

గయానాకు బ్రిటిష్ అదనపు సేన రాక

జార్జిటౌను, మే 25 : ఈ మధ్య చెలరేగిన జాతి వైషమ్య దౌర్జన్యాలను అణచివేసి శాంతిభద్రతలు నెలకొల్పేందుకుగాను బ్రిటిష్ సేనలు అదనంగా ఇంకా ఇక్కడికి రప్పించబడుతున్నాయి.

ఇప్పుడు ఇక్కడ 700 బ్రిటిష్ సైనికులు ఉన్నారు. దేశం అంతా అట్టుడికినట్లు ఉడుకుతోంది. మొన్న రాత్రి సంఘర్షణలలో మరి మరి ఇద్దరు భారతీయులు మృతిచెందారు.

ప్రతికూల పక్షమైన పీపుల్స్ నేషనల్ కాంగ్రెసు నాయకుడు వోల్టెన్‌బరన్‌హాం నిన్న రేడియోలో మాట్లాడుతూ జాతి వైషమ్య దౌర్జన్యాలను ఖండించారు.

జార్సు మైదానానికి ఉత్తరాన తటస్థవర్గం అధీనంలో ఉన్న ఒకచిట్టచివరి పట్టణమైన ముఆంగ్ కెయుంగ్‌ను పాథెట్ లావో సైనికదళాలు నేడు స్వాధీనం చేసుకున్నాయని ఇక్కడ ప్రకటించబడింది.

ఆపట్టణం పాథెట్ లావో సైనికదళాల వశం కాక మునుపే, తటస్థవర్గం సైనిక దళాలు "క్రమబద్ధంగా" ఉప సంహరించు కున్నాయని అధికారవర్గాలవారు పేర్కొన్నారు. ఆ దళాలు సుమారు 70 మైళ్లు పశ్చిమంగా ఉన్న లువాంగ్ ప్రబాంగ్ వైపు వెడుతున్నారు.

కమ్యూనిస్టు అనుకూల సైనిక దళాలు మితవాదవర్గ సైన్యాల అధీనంలో ఉన్న భాంటోవ్ మీదకూడా బాగా పట్టిడి తీసుకున్నాయి. ఈ పట్టణం గ్జియాంగ్ కువాంగ్ దక్షిణాన పాక్‌సేవ్ సమీపాన ఉన్నది.

ముఆంగ్ కెయూంగ్‌మీద పాథెట్ లావో దళాలు 36 గంటలపాటు దాడిచేశాయి. జార్సు మైదానానికి 14 మైళ్ళ వాయవ్యంగా, లువాంగ్ ప్రబాంగ్ రహదారిలో ఉన్న ఈ కేంద్రం, కమ్యూనిస్టు అనుకూలదళాలు నేకువజామున జరిపిన దాడి అనంతరం పతనమైంది.

ముఆంగ్ కెయుంగ్‌లో అన్నిరకాల వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన విమానాశ్రయం ఉంది. అమెరికా కట్టిపెట్టినే ఈ విమానాశ్రయాన్ని సైనికదళాలు సోవియట్ యూనియన్‌లో తయారైన సుమారు 20 పి. టి-76 టాంకుల సహాయంతో రక్షించాయి.

దాడి కొద్దిసేపు ముందు పాథెట్‌లావో శతఘ్నిదళాలు ముఆంగ్ కెయుంగ్ ఎదురుగా మోహరించ బడినవి.

సుమారు 7 వేలమంది తటస్థవర్గం సైనికులు తమ సేనాపతి జనరల్ కాంగ్‌లే ఆధిపత్యంక్రింద పునః సమీకరించబడుతున్నారు.

వలసపాలకులపై ప్రజా పోరాటాలకు పూర్తి మద్దతు

కృశ్చేవ్, నాసర్ సంయుక్త ప్రకటన

మాస్కో, మే 25 :

ఆఫ్రికా ద్వీపకల్పం దక్షిణాంతంలోనూ, ఇతర దేశాలలోనూ వలసపాలకులపై జరుగుతున్న ప్రజాపోరాటాలకు పూర్తిమద్దతు నివ్వగలమని సోవియట్ ప్రధాని కృశ్చేవ్, సమైక్య అరబ్బు రిపబ్లిక్కు అధ్యక్షుడు నాసర్ అభయ హస్తం ఇచ్చారు.

ఈ జిప్టులో శ్రీ కృశ్చేవ్ 16 రోజుల పర్యటన పూర్తికావస్తున్న సమయంలో ఈ వారాయకు విడుదలా రాత్రి కైరోలో ఒక సంయుక్త ప్రకటనపై చేవ్రాళ్లు చేశారు.

ప్రజాపోరాటాలకు పూర్తి నైతిక, భౌతిక మద్దతును పోషిస్తూ వీరు పేర్కొన్న దేశాలు ఇవి: పోర్చుగీస్, ఏడెన్, అంగోలా, మొజాంబిక్, దక్షిణరొడేషియా, పోర్చుగీస్ గినీ, దక్షిణాఫ్రికా.

ఈ యా దేశాల దేశభక్తులపై వలసపాలకులు జరుపుతున్న అత్యాచారాలను పీడ తీవ్రంగా గర్హించారు.

సకలదేశాల సంబంధ బాంధవ్యాలకు శాంతియుత సహజీవనం ప్రాతిపదికగా వుండాలనే సిద్ధాంతాన్ని ఈ ఉభయులూ బలపరిచారు.

స్వతంత్రతంగా అభ్యుదయాన్నికోరి కృషిచేస్తున్న దేశాలపై దుడుకుబడిని, ఆధిపత్యాన్ని సంపాదించటానికి సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలను వీరు ఖండించారు.

ఈజిప్టుకు రష్యా అదనపు సహాయం

ఈజిప్టుకు దరి 25 కోట్ల పౌండ్లకు రూబుల్స్ వరపతి సహాయం చేయటానికి రష్యా సమ్మతించింది. ఈ సొమ్ము ఉక్కు కర్మాగారాలనూ, భారీపరికరాల ఫాక్టరీలనూ, విద్యుత్కేంద్రాలను నెలకొల్పటానికి ఉపయోగ పడుతుంది.

వ్యాపార విస్తృతికి పెద్దదేశాల పథకం

ప్రపంచ వ్యాపార మహాసభకు సమర్పణ

జినీవా, మే 25 : వ్యాపార విస్తరణకు తాము తయారు చేసిన ఒక పథకాన్ని బ్రిటన్ ప్రభృతి పది దేశాలు నిన్న ప్రపంచ వ్యాపార మహాసభ ముందు ఉంచాయి.

ఈ బృందంలో మిగతా దేశాలు : అమెరికా, కెనడా, జపాన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, స్వీడన్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, బెల్జియం.

ఇంతకుపూర్వం ఈ విషయమై అర్థిక అభివృద్ధి చెందిన 75 దేశాలు ఒక రహస్యాన్ని రూపొందించివున్నాయి. దానిపై బాగా లోతు వృద్ధి చెందిన దేశాలతో సంప్రదింపులు జరిపేందుకు భారత్‌సహా 11 దేశాలతో ఒక సారధ్య సంఘాన్ని అని ఏర్పాటుచేశారు.

ఇప్పుడు ఈ రెండు దేశాల బృందం పథకం ఆ పదహారు దేశాలతో సమర్పించిన చర్చలు జరిగిన తర్వాతనే తయారైంది.

ఈ పథకం ప్రకారం : (1) ఎగుమతి వ్యాపార మహాసభ మూడేండ్ల కొకసారి జరగవలసిన లేదా కనీసం తరచుగా, జరగాలి. అభివృద్ధి దేశాల ఆర్థికాభివృద్ధి సమస్యలను అది పరిశీలించాలి. (2) అంతర్జాతీయ వ్యాపార సంస్థలనే పేరుతో ఒక స్థాయి సంఘం ఉంటాయి. ఆర్థిక, సాంఘిక్రమిక పరిషత్తు ద్వారా ఈ మహాసభ కార్యక్రమాలపైనూ జరిపి సర్వ ప్రతినిధి సభకు తెలుపుతూ ఉండాలి.

స్నాతకోత్సవంలో విద్యార్థుల అల్లరి

ముజఫర్‌పూర్, మే 25 : నిన్న ఇక్కడ బీహారు పశువిద్యాలయ స్నాతకోత్సవం జరుగుతున్న సమయంలో కొంతమంది విద్యార్థులు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్యారీలాల్ శ్రీవాస్తవ రచించిన ఇవ్వాలని కోరుతూ అల్లరిచేశారు.

విద్యార్థులు ఇలుకు విసరగా ఇద్దరు పట్టభద్రులు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు.

సెనేటుసభ్యులు, సిండికేటుసభ్యులు స్నాతకోత్సవస్థలం రింగలోసెగ్ కళాశాలవద్దకు వచ్చీరాగానే విద్యార్థులు నేకలుచేస్తూ ప్రదర్శన జరిపారు. ప్రదర్శన అనేక నిమిషాలసేపు జరిగింది. సదర్పరు విశ్వవిద్యాలయ అధ్యక్షుడు అయిన శ్రీ అనంతశయనం అయ్యంగారు ఈ సమయంలో విద్యార్థులు సభ్యతతో నడుచుకోవాలని పదే పదే విజ్ఞప్తి చేసిన పిమ్మట పరిస్థితి కుదుటపడింది.

శ్రీ శ్రీప్రకాశ్‌తో నెహ్రూ గోష్ఠి

దేరాడూన్, మే 24 : శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కొంచెం సడక, కొంచెం కారు ప్రయాణం, ముఖ్యమైన ఫైళ్లు చూడటంతో గడిపారు.

సేద తీరినట్లుగా, ఉల్లాసంగా కనిపించారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీ తరపున డేరాడూన్ జిల్లా మేజిస్ట్రేట్ ముస్సూరీ, షరన్‌పూర్ మొదలైన చోట్లనుంచివచ్చినమంచినువ్వులు ఒక బుట్టెడు ప్రధానికి బహూకరించారు.

మధ్యాహ్నంటీ వేళ శ్రీశ్రీప్రకాశ శ్రీనెహ్రూ కలుసుకున్నారు. అనంతరం వారిరువురు శ్రీమతి ఇందిరాగాంధీ కారులో శ్రీ శ్రీ ప్రకాశ నివసిస్తున్న కొథాల్‌గాట్ వెళ్లారు. అది ఇక్కడికి 8 మైళ్లలో ఉంది.

అక్కడ శ్రీ నెహ్రూ శ్రీ శ్రీప్రకాశ ఒక అరగంటసేపు ఇష్టాగోష్ఠి జరిపారు.

శ్రీ నెహ్రూ నిన్న మధ్యాహ్నం భోజనానంతరం ఒక కునుకు తీశారు. అటుతర్వాత స్థానికంగా ఉన్న తమ బంధువులను కొందరిని కలుసుకున్నారు.

నిన్నటి మాదిరిగానే ఇవ్వాళకూడా శ్రీ నెహ్రూ ముఖ్యమైన ఫైళ్లను పరిశీలించారు.

బొంబాయి, మే 24 : గత ఆరు రోజులలో ఇక్కడ హఠాత్తుగా ఒక ఉదర వ్యాధి సోకిన సుమారు 400 మందిని వివిధ ఆస్పత్రులలో చేర్చారు. వారిలో 19 మంది మరణించినట్లు, నేడు అధికారిత్వా వెల్లడైంది.

వివిధ ప్రాంతాలలోనివారు ఈ వ్యాధికి గురి అయినారని బొంబాయి కార్పొరేషను ప్రతినిధి ఒకరు తెల్పారు.

శాస్త్రితో దలైలామాగోష్ఠి

న్యూఢిల్లీ, మే 24: దలైలామా నేటి సాయంత్రం ప్రత్యేకశాఖ లేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో సమావేశమైనారు.

అంతకుముందు ఆయన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా, పి. ఎస్. పి నాయకుడు ఆచార్య జె. బి. కృపలానీలను కలుసుకున్నారు.

పెరూ ఫుట్‌బాల్ స్టేడియంలో పెద్ద పెట్టున అల్లర్లు: 350 మంది మృతి

అర్జెంటినా పోటీ ఆటలో దుస్సంఘటన: రిఫరీ నిర్ణయంపట్ల నిరసన: ప్రేక్షకుల దౌర్జన్యం

లిమా : (పెరూ), మే 25 :

ప్రక్కనే జాతీయ ఫుట్‌బాల్ స్టేడియమ్‌వద్ద నిన్న చెలరేగిన భయంకరమైన అల్లర్లలో 350 మందిదాకా మరణించినట్లు పోలీసు అధికారులు నేడొక ప్రకటన చేశారు.

ఒలింపిక్ సోకర్‌కు అర్హతను నిర్ణయించేందుకు నిమిత్తం, అర్జెంటైనా, పెరూలమధ్య ఏర్పాటు చేయబడిన ఫుట్‌బాల్ మ్యాచీని రెఫరీ, ఆట ముగియటానికి నాలుగు నిముషాలు ముందుగా నిలిపివేయటంతో అల్లర్లు ప్రారంభమైనాయి.

రెఫరీమీద తలపడటానికి గుంపు ఉద్యుక్తులైనప్పుడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కొంతసేపటికి పరిస్థితి ఉద్రిక్తంగా తయారైనప్పుడు జనం మీదికి కుక్కలను ఉసిగొల్పారు.

ఒలింపిక్ పోటీలో పాల్గొనటానికి అర్హతను నిర్ణయించే ఒక మ్యాచిని రెఫరీ ఆట ముగియటానికి నాలుగు నిమిషాలు ముందు నిలిపివేయటంతో అల్లర్లు చెలరేగాయి. అర్జెంటైనా, పెరూల మధ్య యీ మ్యాచి ఏర్పాటైంది. ఈ అల్లరి ఫలితంగా మరణించిన వారు శతగ్రాములు చాలామంది ఉన్నట్లు సభుత్వము, పోలీసులు జాతీచేసిన ప్రకటనలు పేర్కొన్నాయి.

గాయపడ్డ వారిని లారీల్లో ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అధికారులు అవసరావసిస్థితి నిర్బంధట్లు ప్రకటించారు.

డ్యూటీలో లేని నర్సులను, వైద్యులను తక్షణం ఆస్పత్రికి హాజరుకావలసినదిగా ప్రజాలోగ్యశాఖ అధికారులు విజ్ఞప్తులు ప్రసారం చేశారు.

250 మంది గాయపడ్డారని రేడియో వార్తలు పేర్కొనాయి.

అటు పరిపాలనా ఉత్తరువు తోసిరుచుకు రిఫరీపై దాడిచేయటానికి 40 మందుంది ప్రేక్షకులలోని కొందరు దుర్మార్గులు ప్రయత్నించటంతో గలభా ప్రారంభమైంది. పోలీసులు వెంటనే బాష్పవాయువు ప్రయోగించారు.

స్టేడియంగేట్లు వాలాభాగం మూసివేయబడి ఉన్నందువల్ల దట్టంగా వున్న గుంపు వెనక్కు తప్పించుకుపోలేకపోయారు.

గందరగోళం హెచ్చిపోయి పరిధుల పోలీసులు జనంమీదికి కుక్కలను ఉసిగొల్పారని యీ దృశ్యాన్ని కళ్లారా చూసిన ప్రత్యక్షసాక్షులు చెప్పారు.

బాష్పవాయువుబారినుంచి పారిపోవటానికి గుంపు యిల్లిందటంలో అత్రోక్కిడికి పలువురు అణగారిపోయారని పోలీసులు చెప్పారు. ఈవిధంగా మరణించినవారిలో చాలామంది పిల్లలుగూడా ఉన్నారు.

బాష్పవాయువు లోనికి ప్రవేశించగా వారందరు ఉక్కిరిబిక్కిరై మరణించినట్లు పరిశీలకులు కార్చి చంపబడ్డట్లు కనిపిస్తున్నది. అయితే పోలీసులు, దీనిని ఖండించటానికి నిరాకరించారు.

గుంపు తెరలే జాకీక్లబ్బుకు, యింకా ఆ ప్రక్కనఉన్న అనేక ఇళ్లకు నిప్పుపెట్టారు. గుడ్‌రిచ్ రిటైర్ ఫ్యాక్టరీలో మంటలు కనిపించాయి.

ఒక బస్సు, రెండుకార్లు గూడా తగులపెట్టబడ్డాయి.

మరణించిన వారిలో ఎనిమిదుగురు చిన్న పిల్లలను రాయిటర్ విలేకరి స్వయంగా లెక్కించారు. వీరిలో నలుగురు ప్రాయంగల ఒక బాలికకూడా ఉంది.

ఆయూబ్ అబ్దుల్లా చర్చలు

సహకారానికి కాశ్మీర్ నాయకుని విజ్ఞప్తి

రావల్పిండి, మే 25:

కాశ్మీర్ ప్రజలకు "ముక్తి" భారత్-పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత మైత్రిలో వున్నదని శాంతి సాధనకృషిపై యిచ్చటకు వచ్చిన షేక్ అబ్దుల్లా నిన్న నిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఆహ్వానంపై యిచ్చటకువచ్చిన అబ్దుల్లా అయనతో నిన్న 20 నిమిషాలసేపు సంప్రదించారు. తిరిగి నేటి ఉదయం కలుసుకొంటారు. అటుపిమ్మట దేశీయాంగమంత్రి శ్రీ పాబిబుల్లాఖాన్‌ను కలుసుకుంటారు.

భారత్, పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సఖ్యతకు ఆధారంలో మార్గాలు అన్వేషించగలవని అబ్దుల్లా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

భారత నాయకులందరితో పాకిస్తాన్ నాయకులు కూడా సహకార సుహృద్భావాలు ప్రదర్శిస్తే దేశవిభజనవల్ల కలిగిన "గాయాలు మానే సుదినం", ఉభయదేశాలూ శాంతి సామరస్యంతో సహజీవనం గడపే సుదినం అతికాలంలోనే రాగలదని ఆయన అన్నారు.

అతిచేరువలో వున్న పొరుగు రాజ్యంతో స్నేహసంబంధాలు పెంపొందించుకొనడం ద్వారా పాకిస్తాన్ తన స్వాతంత్ర్యాన్ని పదిలపరచుకోగలదని కూడా అబ్దుల్లా నమ్మియున్నారు.

స్నేహసద్భావాలు వెల్లువెత్తబడనిదే యుద్ధ విరమణరేఖ కిరువైపుల ఎదురు బొదురుగా నిలిచివున్న సైన్యాలు పోరు విరమించక పోవచ్చునన్నారు.

ఏ కాశ్మీర్ సమస్యా పరిష్కారమార్గమూ భారత్ మరాఠీత సరూపాన్ని బలహీనపరచరాదని అబ్దుల్లా నొక్కిచెప్పారు.

ప్రత్యేక పి. ఐ. ఏ. విమానంలో ఢిల్లీ నుంచి యిచ్చటకు వచ్చిన షేక్ అబ్దుల్లాకు బ్రహ్మాండమైన స్వాగత మివ్వబడింది. ఛాక్లాలా విమానాశ్రయంలో 10 వేల మంది ప్రజలు గుమిగూడి ప్రభుత్వపు స్వాగతపు ఏర్పాట్లను సరిగా సాగనివ్వలేదు.

విమానాశ్రయంనుంచి అధ్యక్ష అతిథి భవనానికి ఉరేగింపుగా వెళ్ళిన అబ్దుల్లాకు 10 మైళ్ళ మార్గంలో ప్రజలు జయజయ ధ్వానాలు పలికారు.

గత రాత్రి అబ్దుల్లా గౌరవార్థంఆయూబ్ ఖాన్ విందుచేశారు. 22 మంది అతిథులు విందులో పాల్గొన్నారు. వారిలో విదేశాంగ మంత్రి శ్రీ జడ్ ఎ. భుట్టో, దేశీయాంగ మంత్రి శ్రీ పాబిబుల్లాఖాన్ కూడా కలరు.

ఇచ్చట సంప్రతింపులు ముగించిన మీదట అబ్దుల్లా మే 27 వ తేదీన "ఆజాద్" కాశ్మీర్ వెడలారు.

అబ్దుల్లా పక్షంలోజంపాటు పాకిస్తాన్‌లో వుంటారు.

మరే విదేశప్రముఖునికి ఇంతపెద్ద గుంపు స్వాగతమిచ్చి వుండలేదని స్థానిక పాత్రికేయులు అంటున్నారు.

టాప్రలేని బస్సుకారులో అబ్దుల్లాలోపాటు భుట్టోకూడా విమానాశ్రయంనుంచి అతిథి భవనానికి వెళ్లారు. విమానాశ్రయంలో జనం అబ్దుల్లాను చూచిన తడవునే "కాశ్మీర్ కేసరి జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. కాశ్మీర్‌లో భారత్ కఠిన చర్యలు మానాలని, కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాలని కోరే నినాదాలకల అట్టబొర్డులను కొందరు చేబట్టి వున్నారు.

ఆయూబ్ తరపున భుట్టో హబీబుల్లా ఖాన్‌లు లాంఛనాలతో అబ్దుల్లాకు స్వాగతం చెప్పవలసి వుండగా గుంపులో దాదాపు 200 మంది కట్టుదిట్టాలన్నీ తెంచివేశారు. మంత్రులు మహాకష్టంపైని అబ్దుల్లావద్దకు చేరలేకపోయారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ "అధ్యక్షుడు"ఖుర్షీద్‌కుకూడా అవస్థ తప్పలేదు. దరిమిలాగుంపు త్రోక్కిసలాట మరీ హెచ్చుగా ఇవ్వరు మంత్రులు అబ్దుల్లా కారులో ఎక్కలేకపోయారు. కార్లు అధ్యక్ష అతిథి భవనానికి బయలుదేరి ఒక మైలు వెళ్లనమీపటకాని మంత్రుల గుర్తింపు సంగతి ఎవ్వరూ చూడలేదు. ఆ తర్వాత అబ్దుల్లా కారును కొద్ది నిమిషాలు ఆపగా వెనక కార్లలో వున్న భుట్టో ముందుకువచ్చి అబ్దుల్లా కారు ఎక్కారు. మూడుమైళ్ళ ప్రయాణం పిమ్మట గుంపులు మరీ ఎక్కువయ్యేవరికి అబ్దుల్లా తన కారులోనుంచి దిగి టాపులేని జీపులో ఎక్కారు.

విలేకరులు విమానాశ్రయంలో అబ్దుల్లాను కలుసుకొనలేకపోయారు. అధ్యక్ష అతిథి గృహంలోనికి వారిని రానివ్వలేదు.

తదనంతరం షేక్ అబ్దుల్లా విలేకరులతో ముచ్చటిస్తూ కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మార్గం లేదనే నిరాశాభావం భారత్‌లో కానవచ్చింది కాని తమవంటుకు అలా అనుకోడంలేదన్నారు. సుహృద్భావం వుంటే సాధించలేనిదంటూ వుండదన్నారు.

మూడు షరతులు

కాశ్మీర్ పరిష్కారానికి తా నివరకే మూడు షరతులు పెట్టివున్నానని, వాటిని ఆమోదిస్తే ఆ ప్రతిపదికంపై రాజీ సాధించవచ్చునని నొక్కిచెప్పారు. భారత్ మరాఠీతత్వభూపానికి భంగం వాటిల్లకుండా కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించాలని తాను గట్టిగా చెప్పడంలో ఉద్దేశం భారత్‌లోని అల్పసంఖ్యాక వర్గాలకు పోని కలుగకుండా చూడడమే నన్నారు.

"మీరేప్పైనా ఇదమిత్థమైన రాజీప్రతిపాదన వెటాలెత్తారా?" అని ప్రశ్నించగా "నాజేజోలో అటువంటిదేమీలేదు" అని అబ్దుల్లా జవాబిచ్చారు. అయితే పాక్ వైపు భారత్‌తో మైత్రీప్రయత్నాలు అభిలషిస్తూ వుంటే భారత్, పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజలను సంతృప్తిపరచగల రాజీమార్గాన్ని సంప్రతింపులద్వారా సాధించదగునన్నారు.

అయూబ్‌కు కాశ్మీర్ పువ్వులు, ఫలాలు

షేక్ అబ్దుల్లా ఆయూబ్‌ను కలుసుకొనేముందు ఆయనకు తాను కాశ్మీర్‌నుంచి తెచ్చిన పువ్వులు, ఫలములు సంపారు.

అబ్దుల్లాతోపాటు వహాలానా సుహ్రవర్దీ, మీర్జా మహమ్మద్ అఫ్జల్ బేగ్‌కూడా వచ్చారు. అబ్దుల్లా స్వతంత్రబృందిగా మరి తొమ్మిదుగురు వచ్చారు.

పోప్‌పాల్ విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, మే 24 : మతాధికారులు ఆధునిక కాలావసరాలకు తగినట్లుగా వ్యవహరించాలనీ, అతి యాచనను తొలగించాలనీ పోప్‌పాల్ కోరారు.

ప్రపంచములో ఏ ప్రాంతములో నైనా నిజంగా పేదవారైన వారికి సహాయము చేసేందుకు, దేవుడిచ్చిన దానితోనే ప్రయత్నించాలనీ, కనీస అవసరాలు తీర్చుకోవడంతోనే తృప్తి పడాలనీ, కష్టాలను చిరునవ్వుతో స్వీకరించాలనీ, విలాస వ్యామోహాన్ని వదలుకోవాలనీ పోప్‌పాల్ కోరారు.

విధేయతావశ్యకతను పురస్కరిస్తూ, మతాధికారులు మానవుని "దాస, గౌరవాల" పరిధులకు లోబడి ఉండాలని పోప్‌పాల్ అన్నారు.

భగత్‌కు గాయాలు

పాట్నా, మే 24 : కేంద్ర ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ బలిరాం భగత్ నేడు కారు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారని ఆయన ఆంతరంగిక కార్యదర్శి తెల్పారు. ఇక్కడకు సుమారు 18 మైళ్ళ దూరంలో మనేర్, బిహ్తా మధ్య ఈ ప్రమాదం సంభవించింది.

కారు పాట్నానుండి ఆర్రహ్‌కు వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ట్రక్కు ఒకటి దానిని ఢీకొన్నదని తెలుస్తున్నది. కారు బాగా దెబ్బతిన్నది. ఆర్రహ్‌లో శ్రీ భగత్‌కు ప్రథమ చికిత్స చేశారు.

చక్కెర వ్యాపారులు

హైదరాబాద్ కలెక్టరు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 25 : వ్యాపారులు అవినీతి మార్గాలకు దిగి వినిమయదార్లను అనవసరమైన ఇబ్బందులకు గురిచేస్తే వారికి కఠినమైన శిక్ష విధింపబడుతుందని హైదరాబాదు జిల్లాకలెక్టరు, రాజధాని పంచదార కంట్రోలుడు శ్రీ పి. వి. రత్నం హెచ్చరించారు.

ఆయన నిన్న సాయంత్రం బర్కత్‌పురలోని ఆంధ్ర యువతి మండలిలో పంచదార విలర్ల వ్యాపారుల సమావేశంలో మాట్లాడారు.

చిల్లర దుకాణాలు సక్రమంగా పనిచేయటం లేదని కలెక్టరుకు అనేక ఫిర్యాదులు వచ్చాయి.

ఇకపై ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వినియోగదార్లకు గుర్తింపు కార్డులను యివ్వనున్నట్లు ఆయన తెల్పారు. అత్యవసర పరిస్థితి దినాలలో వ్యాపారులు పూర్తిగా లాభాలనే చూసుకోరాదని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పంచదార కోటాను తగ్గించిందని ఆయన వివరించారు. వ్యాపారుల సహకారాన్ని ఆయన అభ్యర్థించారు.

చిల్లర వ్యాపారుల సంఘాధ్యక్షుడు శ్రీ సీర్వం సత్యనారాయణ గుప్తా, సేల్స్ సులాన్ పొగాకు కంపెనీ అధ్యక్షుడు శ్రీ సేన్ కూడా వర్తకుల సహకారానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక వ్యవస్థలో ఇంకా అసమత్వ చిహ్నాలు

ప్రణాళికా సంఘం వివరణ: 1963 ద్వితీయార్థంలో పరిస్థితి సమీక్ష

న్యూఢిల్లీ, మే 24: దేశ ఆర్థిక వ్యవస్థలో గత సంవత్సరం మొదటి మూడు మాసాలలో కనుపించిన "అసమర్థతి చిహ్నాలు", ఆ తరువాత జూలై-డిసెంబరు మధ్యకాలంలో కూడా అట్లాగే ఉన్నట్లు ప్రణాళికా సంఘం చేసే ఆర్థిక పరిస్థితిపై సమర్పించిన అర్ధ సంవత్సరం సమీక్షలో తెలియ జేసింది.

కొన్ని వ్యవసాయ సరుకుల సరఫరాలు తగ్గటం, అభివృద్ధి, రక్షణ ఖర్చులు ఎక్కువ కావటంవల్ల పత్రిడి పెరగటం ఇందుకు కారణాలుగా పేర్కొనటం జరిగింది.

తిండిగింజలు, పరిశ్రమలకు కావలసిన ముడిసరుకుల ధరలు 1963 డిసెంబరులో పెరుగ నారంభించాయి. ఇది మామూలుగా ఈ సీజనులో వ్యక్తమయ్యే ధోరణికి విరుద్ధమైన పరిణామం: దీని ప్రభావం వాడకం దారుల ధరల సూచిక మీద కూడా విపరీతంగా పడింది.

వ్యవసాయోత్పత్తి గత సంవత్సరంలో కంటే 3.3 శాతంతగ్గింది. బియ్యం ఉత్పత్తి 3 కోట్ల 40 లక్షల టన్నులనుంచి 3 కోట్ల 15 లక్షల టన్నులకు పడిపోయింది. గోధుమ ఉత్పత్తి 7.5 శాతం, బార్లీ ఉత్పత్తి 21.5 శాతం తగ్గిపోయాయి.

జనములేసే ప్రదేశం 1.8 శాతం, పరుసెనగ వేసే ప్రదేశం 4.6 శాతం పెరిగినట్లు 1963-64 సంవత్సరానికిగాను వేసిన ప్రాథమిక అంచనాలు తెల్పుతున్నాయి.

వ్యవసాయోత్పత్తిలో పరిశ్రమలే ప్రధాన ఉత్పత్తి మెరుగుగా ఉన్నట్లు ఈ సమీక్ష తెలియజేసింది. 1963 సంవత్సరం మొదటి నుంచి మాసాలలో వెలువరి నటు సూచిక 1962 లో అదేకాలంలో కంటే 8.7 శాతం హెచ్చుగా ఉన్నది. 1962 లో 1961 లో కంటే 6.7 శాతం పెరుగుదల కనిపించింది. అయితే ఇది మూడవ ప్రణాళికలో నిర్ణయించుకున్న 11 శాతం అభివృద్ధి కంటే చాలా తక్కువ.

రిజర్వు బ్యాంకు ఇచ్చిన ఋణాలమీద కూడా ఈ సమీక్ష కొన్ని వివరాలు తెల్పింది. ఋణాలు ఇవ్వటంలో తాను అనుసరిస్తున్న విధానాన్ని రిజర్వుబ్యాంకు 1963 అక్టోబరు మాసాంతం నుంచి సవరించినప్పటికీ, ఆ బ్యాంకు నుంచి తీసుకొనబడిన ఋణాలు 1963 అక్టోబరు నుంచి డిసెంబరువరకూ గల మూడు మాసాలలో అదేకాలంలో తీసుకొనబడిన ఋణాలకంటే రు 6 కోట్లు తక్కువ.

కార్మిక వసతులకు సంబంధించినంతవరకూ, ప్రణాళికలో నిర్ణయించుకున్న స్థాయికి కార్మిక వసతులను సమకూర్చుకొనటంలో కొన్ని రాష్ట్రాలు ఇబ్బందిపడుతున్నట్లు ప్రణాళికా సంఘం తెలియజేసింది. 1963 నవంబరులో జరిగిన రాష్ట్రాల కార్మికమంత్రుల సమావేశం, అమ్మకం పన్ను వసూళ్లు, మార్కెట్‌లో అప్పుడు, చేసుకున్న ఋణాలు తీర్చుటకు చేయవలసిన ఏర్పాట్లు, ఆస్తిపన్ను, నీటిపారుదల ప్రాజెక్టులమీలంగా వస్తున్న ప్రతిఫలం, విద్యుచ్ఛక్తి రేట్లు ఇత్యాది విషయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించింది.

చిన్నమొత్తాల పొదుపు పథకంక్రింద వసూళ్లు హెచ్చాయి. ఈ పథకంక్రింద 1962 లో డిసెంబరు మాసాంతంవరకూ రు 31 కోట్ల 45 లక్షలు వసూలుకాగా 1963 లో అదేకాలంలో రు 70 కోట్ల 4 లక్షలు వసూలు అయింది. ఈ పథకంద్వారా రు 105 కోట్లు సేకరించవచ్చునని బడ్జెట్‌లో అంచనా వేయగా రు 120 కోట్లు సేకరించవచ్చునని ఇప్పటి అంచనా.

విదేశాలనుంచి తిరుగుముఖం చేసుకుని తిరిగి వెనుకటికేసే పరుగులుపెట్టి ఎగుమతులు 1963 ఉత్తరార్థంలో పెరిగాయి. అంతకు క్రితం అదేమాసాలలో రు 63 కోట్ల 19 లక్షలు విలువగల సరుకులు ఎగుమతికాగా, ఈ ఆరు మాసాలలో రు 72 కోట్ల 71 లక్షలు విలువగల సరుకులు ఎగుమతిఅయ్యాయి. అయితే దిగుమతులు విలువ రు 80 కోట్ల 54 లక్షలనుంచి రు 74 కోట్ల 79 లక్షలకు తగ్గింది.

1963 జనవరినెలలో మన దేశానికి రు 232 కోట్ల 23 లక్షలు విలువచేసే విదేశీద్రవ్యం నిలువలు ఉండగా, డిసెంబరు నాటికి ఆ నిలువలు రు 289 కోట్ల 13 లక్షలకు పెరిగాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని సహాయక బ్యాంకులు

స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా మరియు క్రింద తెలిపిన దాని సహాయక బ్యాంకులలోని ఖాళీలలో ప్రొబేషనరీ ఆఫీసర్లుగా నియమించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. స్టేట్ బ్యాంకు ఆఫ్ బికానీర్ అండ్ జైపూర్.
2. స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్.
3. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండోర్.
4. స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూర్.
5. స్టేట్ బ్యాంకు ఆఫ్ పాటియాలా.
6. స్టేట్ బ్యాంకు ఆఫ్ సౌరాష్ట్ర.
7. స్టేట్ బ్యాంకు ఆఫ్ తిరువాన్కూర్.

అభ్యర్థులు భారత పౌరులై యుండవలెను. 1964 జూలై 1 వ తేదీ నాటికి 21 సంవత్సరములకు లోపున లేక 25 సంవత్సరములకు పైబడి యుండరాదు. గుర్తింపబడిన యూనివర్సిటీ పైన్సు, ఆర్ట్సు లేక కామర్స్ నందు ఫస్టు క్లాసు లేక పై సెకండ్ క్లాస్ బాచిలర్స్ లేక మాస్టర్స్ డిగ్రి పొంది యుండవలెను.

గమనిక:—షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులకు 25 సంవత్సరముల వయో పరిమితి సడలింపబడును. రిహాబిలిటేషన్ పైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ నుండి తగ్గించబడిన అభ్యర్థులకు, గ్రాడ్యుయేట్లు అయిన 27 సంవత్సరములు, పోస్టు గ్రాడ్యుయేట్లు అయిన 30 సంవత్సరముల వరకు వయోపరిమితి సడలింపబడును. ప్రత్యేక విద్యా యోగ్యతలు, బ్యాంకింగునందు శిక్షణ, అనుభవము గల అభ్యర్థులకు 28 సంవత్సరములవరకు వయోపరిమితి సడలింపబడును.

ఎన్నుకోబడిన అభ్యర్థులు ప్రొబేషనరీ ఆఫీసర్లుగా మూడు సంవత్సరముల కాలం శిక్షణ పొందవలసి యుండును. బ్యాంకువారి నిర్ణయమునకు లోబడి పై కాల పరిమితి తగ్గించబడవచ్చును. తర్వాత యుక్తమైనవారిని బ్యాంకు పర్మీనులో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా విషయములో, మూడవ గ్రేడ్ స్టాఫ్ ఆఫీసర్లుగను, సహాయక బ్యాంకుల విషయములో 'సి' గ్రేడ్ ఆఫీసర్లుగను స్థిరపరచబడుదురు. ప్రొబేషనరీ ఆఫీసరుగా ఉద్యోగములో చేరిన తేదినుండి క్రింద తెలిపిన విధముగా జీతము, అలవెన్సు యివ్వబడును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జీతం రు 350—350—25—400—30—580— ఇబి —620—30—770—40—810—ఇ బి—900—50—1000

డియర్‌నెస్ అలవెన్స్ : ప్రస్తుతం జీతంలో 30%

హౌస్ అలెవెన్స్ : ప్రస్తుతం జీతంలో 15% కొన్ని ప్రధాన నగరములలో పెక్కుతక్కువ రేటు

సహాయక బ్యాంకులు

జీతం : 300—300—25—400—30—460— ఇబి —490—30—580—40—620.

డియర్‌నెస్ అలెవెన్స్ : ప్రస్తుతం జీతంలో 15%

హౌస్ అలెవెన్స్ : ప్రస్తుతం జీతంలో 15% కొన్ని ప్రధాన నగరములలో 'సిటి అలవెన్స్' అదనముగా యివ్వబడును.

ప్రత్యేక అర్హతలు, బ్యాంకింగులో శిక్షణ, అనుభవము గలవారికి, బ్యాంకువారి ఇష్టానుసారము సీనియారిటి మరియు హెచ్చు ప్రారంభ వేతనము యివ్వబడును. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలోని ప్రొబేషనరీ ఆఫీసర్లకు కాంట్రిబ్యూటరి ప్రావిడెంట్ ఫండ్ మరియు పెన్షన్ వసతులు గలవు ఎసోయక బ్యాంకులలోనివారికి కాంట్రిబ్యూటరి ప్రావిడెంట్‌ఫండ్ మరియు గ్రాచుయిటి వసతులు గలవు.

పురోభివృద్ధికి రాగలవారికి ఆఫీసర్ల—పై గ్రేడ్లకు ప్రమోషన్‌చేయు అవకాశము గలదు.

దరఖాస్తులు నిర్ణీత ఫారములో, అభ్యర్థి స్వదస్తూరితో వ్రాసి పంపవలెను. దరఖాస్తు ఫారములు, సెక్రటరి అండ్ ట్రెషరర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు లేక న్యూఢిల్లీ వారి వద్ద నుండి స్వయముగా గాని లేక 25 న. పై. స్టాంపు అంటించిన స్వంత అడ్రసు గల కవరుని పంపి పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తులను 30—6—1964 తేదీకి పూర్వం చేరునట్లు క్రింద తెలిపిన విధముగా పంపవలెను :—

క్రింది స్టేట్లలోని లేక యూనియన్ ప్రాంతములలోని యూనివర్సిటీలకుచెందిన గ్రాడ్యుయేట్లు సెక్రటరి అండ్ ట్రెషరర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కలకత్తా వారికి పంపవలెను.

అస్సాం, బిహార్, ఒరిస్సా, తూర్పు ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర.

క్రింది స్టేట్లు యందలి యూనివర్సిటీకి చెందిన గ్రాడ్యుయేట్లు సెక్రటరి అండ్ ట్రెషరర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బొంబాయివారికి పంపవలెను.

గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

క్రింది స్టేట్లు యందలి యూనివర్సిటీలకు చెందిన గ్రాడ్యుయేట్లు సెక్రటరి అండ్ ట్రెషరర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసుకు పంపవలెను.

ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, పైనూరు.

క్రింది స్టేట్లు లేక యూనియన్ ప్రాంతములలోని యూనివర్సిటీలకు చెందిన గ్రాడ్యుయేట్లు సెక్రటరి అండ్ ట్రెషరర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీకి పంపవలెను.

జమ్ము & కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్.

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా లేక దాని సహాయక బ్యాంకులలో యిదివరకే సర్వీసులో నుండి, పనిచేసిన విద్యార్థులు గరిగి, 1—7—1964తేది నాటికి 26 సంవత్సరముల కంటె ఎక్కువ వయస్సు కాని, ఉద్యోగులు, వారు డిగ్రీ పొందిన యూనివర్సిటీతో సమిత్రములేకుండా, వారు పనిచేయు బ్రాంచి ఏజంటు మేనేజరు లేక డిపార్టుమెంటు హెడ్ ద్వారా దరఖాస్తు చేయవచ్చును. ఈ అభ్యర్థులు పై తెలిపిన తేది నాటికి బ్యాంకులో 3 సంవత్సరములకు మించని స్థిరమైన సర్వీసు చేసియుండవలెను. మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్ పరీక్ష యందు కనీసం మొదటి సార్టు లేక దానికి సమానమైన పరీక్ష పాసయి యుండవలెను.

బ్యాంకు డైరెక్టర్లకు అభ్యర్థనలు సంపుట లేక ఎట్టి కాన్వాసింగ్ చేసిన, అభ్యర్థులు అనర్హులగుదురు.

శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

హైదరాబాద్, మే 24 : చిక్కడపల్లిలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 25 నుండి జూన్ 2వ తేదీవరకు శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుపుతారు.

ప్రతిదినము ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 12 వరకు వేదపారాయణ ఇతు సేవల, సాయంకాలం 6 గం నుండి శేష వాహనాది సేవలు, రాత్రి 10 గంటలకు హరి కథలు, భజనలు జరుగుతాయి. మే 29న సాయంత్రము 6 గంటలనుండి శ్రీ స్వామి కళ్యాణ మహోత్సవము, 31వ తేదీ సాయంత్రము రథోత్సవము జూన్ 2న శృంగార డోలోత్సవము జరుగుతుందని శ్రీ జి.జగ్గయ్యగౌడ్ తెలియజేస్తున్నారు.

* వర్గ ప్రకటనలు *

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యాయ వెండర్లు కావలెను.

ఊరు.	జిల్లా.
చిర్వగంజాం	గుంటూరు
పెదనందిపాడు	"
మాచర్ల	"

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఇంగ్లీషు పుస్తకములు

300 Model Letter Writer and Business correspondence Rs. 2-50. A Dictionary of Idioms and Phrases Rs. 1-50. పోస్టేజి అదనము. **A. S. Money & Co.** (AP), 24, Veeraswami Pillai St., Madras-1.

వైద్యము

ఉచితము! బొల్లికి! ఉచితము!

బొల్లివ్యాధి కుదరదని చాలమంది అనుకుంటారు. కానిఅదినిజంకాదు. మేము బాగా వాడి చూచి పరిశోధనచేసి తయారుచేసిన మందుతో కుదర్చగలం. 'శివాత్రవనాస్' అనుమందుతో కుదర్చబడును. శరీరం ఏభాగంలోఉన్న తెల్లమచ్చలైనను నయమగును. వేలాది యోగ్యతాపత్రములుకలవు. ఒకబుడ్డిమందు ఉచితంగా పంపబడును. **Manager, shree Samajkalyan Bhawan. No. 6, P. O. Lal Bigha (Gaya)**

దక్షిణ రైల్వే

నోటీసు

పూనా (మీటర్‌గేజి), రైచూరు, వాల్తేరు, విజయవాడ మార్గములద్వారా ప్రయాణములకు మూడవ తరగతి స్లీపర్ మరియు సిట్టింగు వసతులకై చేసికొను అడ్వాన్సు బుక్కింగు కాలమును తాత్కాలికముగా 10 రోజులునుండి 15 రోజులవరకు హెచ్చించడమైనది. పై జంక్షన్లనుండి 160 కిలో మీటర్లకంటె తక్కువ దూరమునందు స్టేషన్లకును లేక దక్షిణ రైల్వేమీది లోకల్ బుక్కింగులకు యీ హెచ్చింపబడిన అడ్వాన్సు బుక్కింగులు చెల్లవేరవు.

2. లేదీ 1-6-64 నుండి 31-7-64 వరకు రెండు దినములు కలిసి ఏ తేదీలోపైనను ప్రారంభమగు ప్రయాణములకు ఈ పెడిగింపబడిన కాలము చెల్లును.

3. ప్రయాణము చేయు ప్రజలు ఈ వసతులను గమనించి తమ ప్రయాణములను సుఖవంతము చేసుకొన గోరడమైనది.

మద్రాసు 20-4-64 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

(బి. వి. వి. సంఘముయొక్క)

బసవేశ్వర్ ఇంజనీరింగ్ కాలేజి, బగల్‌కోట (మైసూర్ స్టేట్)

(కర్నాటక్ యూనివర్సిటీ, ధార్వార్‌నకు అనుబంధమైనది)

15—6—1964 తేది కాలేజి పునఃప్రారంభింపబడి, కర్నాటక యూనివర్సిటీకి చెందిన సివిల్, మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ యింజనీరింగ్‌లో బి.ఇ. డిగ్రీ పొందుటకు కోర్సులు యివ్వబడును. (i) బి. ఎస్‌సి. పార్టు—I కు సమానమైన అయిదు సంవత్సరముల ఇంటిగ్రేటెడ్‌కోర్సు మొదటిసంవత్సరం. (ii) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరము (పదు సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ కోర్సునందు రెండవ సంవత్సరము) లలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్. దరఖాస్తు ఫారములకై రు. 2/—లను ప్రిన్సిపాలునకు అందునట్టు పోస్టులు అర్డరును, స్వంత చిరునామా గల 35 న. పై. స్టాంపులు అంటించబడిన (9" × 4") కవరును పంపి ప్రిన్సిపాల్‌వారి ఆఫీసునుండి పొందవచ్చును. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది : **5—6—1964.**

కె. ఎం. గంగాధరయ్య, ప్రిన్సిపాల్.

దక్షిణాదిలో తెలుగు జాతీయతా పరిరక్షణ

చెన్నపురి ఆంధ్రమహాసభ కృషి : వార్షికోత్సవసభలో శ్రీ సోమయాజులు వివరణ

మదరాసు, మే 25 . దక్షిణాదిలోని తెలుగు వారికి అందరికీ పాతిథ్యం వహిస్తూ నగరంలో గొప్ప సాంస్కృతికి కేంద్రంగా విలసిల్లుతున్న 'చెన్నపురి ఆంధ్రమహాసభ'మ అన్నివిధాలా పటిష్ఠంచేయవలసిన అవసరాన్ని గురించి సభ వార్షికోత్సవాల సందర్భంలో నిన్న సాయంత్రం, యిక్కడి వి. సి. పాలు వద్ద ఏర్పాటుచేయబడిన సమావేశంలో మహాసభ అధ్యక్షులు శ్రీ వై. వి. సోమయాజులు నొక్కి చెప్పారు.

ఈ సమావేశానికి సభాధ్యక్షులు శ్రీ సోమయాజులు అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం, సభా వ్యవహారాలు నిర్వహిస్తున్న సభ్యుడు (మెంబర్—ఇన్—చార్జి) శ్రీ రామమూర్తి ఆరంభంలో అధ్యక్షునికీ, సభికులకు స్వాగతం చెబుతూ, నగరంలో 13 లక్షలమంది తెలుగువారున్నట్లు అంచనా వేయబడ్డదనీ, యింతమంది తెలుగువారున్నప్పటికీ ఆంధ్ర మహాసభకు తగినంత మంద సభ్యులు లేకపోవటం శోచనీయమైన విషయమనీ అన్నారు. అయినా యీ విషయంలో తగినంత కృషి జరగటంలేదని చెబుతూ యిలాంటి వార్షికోత్సవాలకైనా వారి యిక్కడ సమావేశపరచటానికి ప్రయత్న జరగాలని ఆయన సూచించారు, వి. సి. పాలు వ్యవహారాలను తదితర చిక్కులను ప్రస్తావించి విషమ పరిణామాలు కొన్ని యిటీవల తటస్థించాయనీ, కేవలం దైవానుగ్రహంవల్లనే మన మీరా అక్కడ సమావేశం కాగలిగామనీ శ్రీ శ్రీరామమూర్తి చెప్పారు. సభ కిప్పుడు సమర్థుడు, కార్యదక్షుడు అయిన అధ్యక్షుడు ఉన్నారంటూ, వీరి హయాములో సభ చిక్కులు, యాత్తాత్తా తొలగి వి. సి. పాలు, ఆంధ్ర మహాసభ ట్రస్టుగానే స్థిరపడగలదని ఆశించవచ్చునన్నారు. దక్షిణాది నగరాల్లోను సబ్నాల్లోను పలువావుల్లో ఆనేక తెలుగు పేర్లు కనిపిస్తాయని చెప్పి వాటిని తొలగించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదనీ, వాటిని నిలిపివేయటానికి సభ కృషి చేసుందని ఆయన తెలిపారు. నగరంలోని తెలుగువారు సంవత్సరానికి రు 5 చెల్లించి సభ్యులుగా చేరటంద్వారా మదరాసులోని తెలుగుదనాన్ని తెలుగు జాతిని, తెలుగు భాషను కాపాడవలసి ఉన్నదని ఆయన కోరారు.

తరువాత సభాధ్యక్షులు శ్రీ సోమయాజులు ప్రసంగిస్తూ 40 సంవత్సరాల క్రిందట సభ ప్రారంభమై నప్పటినుంచి యింతవరకు ఏర్పాటవుతూవచ్చిన వార్షికోత్సవ విందును లూ సంవత్సరం విరమింపజేయటానికి తానే బాధ్యుణ్ణని తెలియజేశారు. ఏటా యిచ్చే విందును లూ సంవత్సరం ఏర్పాటుచేయనందుకు తమకుగూడా బాధగానే ఉన్నదంటూ అయితే సభ యీనాడున్న పరిస్థితుల దృష్ట్యా విందును రద్దుచేయవలసి వచ్చిందన్నారు. ఈ ఉత్సవాన్ని కుటుంబంగా జరుపుకునే పక్షంలో ఆ మొత్తాన్ని యింకో అవసరమైన ఖర్చును ఉపయోగించవచ్చునని తానే సూచించి ఉన్నానన్నారు. నగరంలో 13 లక్షల మంది తెలుగువారు ఉంటే ఉండవచ్చునంటూ, "ఇందులో ఎంతమంది యిస్తారు?" అందరి వద్దకు మనము వెళ్లుతున్నామా?" అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్ర మహాసభ వి.సి. పాలులోనే శాశ్వతంగా ఉంటుందని తనకు విశ్వాసం కలిగిందనీ, అదృష్టంగూడా బాగానే ఉన్నట్లు తోస్తున్నదనీ అధ్యక్షులు చెప్పారు. సభ స్వయంపోషకంకావలసిన అవసరాన్ని ఉద్ఘాటిస్తూ, సభ్యత్వంద్వారా సుమారు రు. 4 వేలు మన్నదనీ, నష్టంలేకుండా నడవవలంటే నాటకాలు, సినిమాలు, కాంటీన్‌ల లాంటి వాటిని ఏర్పాటు చేయటంద్వారా డబ్బు సమకూర్చుకొనవలసి ఉన్నదనీ శ్రీసోమయాజులు సూచించారు. ఈ కార్యకలాపాలను పైన వేసుకొని చేయటానికి ఉత్సాహవంతులైనవారు ముందుకువచ్చి పనిచేయనందనీ కూడగట్టుకొని రావటం ముఖ్యమన్నారు.

నగరంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోను, వ్యాపారసంస్థల్లోను పెక్కుమంది తెలుగువారు ఉన్నారని చెప్పి వారిని సమీపించి సభ్యులుగా చేర్పించటానికి కృషి జరగాలన్నారు.

తరువాత విజయనగరం హిందీ పండితులు శ్రీ ఉల్లి అప్పల నరసయ్య చేమనతకానికి తాము హిందీలో రచించిన గీతాలను పాడి వినిపించారు.

శ్రీ కోట సత్యరంగయ్యశాస్త్రి అశువుగా శ్లోకాలు పద్యాలు చెప్పారు.

సినీఆర్టిస్టు శ్రీ టి. కాశీనాథ్, మిమిక్రీ—విచిత్రవ్యక్తులు, ఎంత అలవాట్లు వాటి అనుకరణ—ప్రదర్శనను ఎంతో రసవత్తరంగా ప్రదర్శించారు.

కార్యదర్శి శ్రీ, సి. రాధాకృష్ణయ్య వందనసమర్పణతో ఉత్సవం ముగిసింది.

వేరుశనగపంట కొత్త రికార్డు

న్యూఢిల్లీ, మే 23 : 1963-64 లో భారత్‌లో వేరుశనగ ఉత్పత్తి 5,290 600 టన్నులని అంచనా. వేరుశనగ ఇంత ఎక్కువగా ఎన్నడూ పండలేదు. ఇది క్రిందిటేడు ఉత్పత్తికన్నా 9.7 శాతం ఎక్కువ.

ఆహార, వ్యవసాయసంత్రిత్వశాఖ లెక్కలకు అర్థిక, గణాంకశాఖల డైరక్టరేటు 1963-64 వేరుశనగ ఉత్పత్తి లెక్కలను విడుదల చేసింది. ఈ ఏడాది వేరుశనగ సంటు క్రిందఉన్న ప్రాంతం 16,814,000 ఎకరాలు. క్రిందిటేడులో పోల్చిచూస్తే ఇది 148,000 ఎకరాలు తక్కువ అనగా 0.9 శాతం తగ్గింది. ఉత్పత్తి 4,[illegible]9,400 టన్నులు అనగా 9.7 శాతం పెరిగింది. 1663-64 లో ఎకరా ఉత్పత్తి 694 పౌండ్లు. ఇది క్రిందిటేడు ఎకరా ఉత్పత్తికన్నా 10.7 శాతం ఎక్కువ.

18 రోజులలో 120 ఫ్లాట్ల నిర్మాణం

రష్యన్ పద్ధతిపట్ల మద్రాసుమంత్రి ఆసక్తి

మాస్కో, మే 24 : సోవియట్ పెట్రోలజీ గొప్ప ప్రగతిని సాధించిందనీ, ప్రపంచం మొత్తంమీద అత్యధికమైన పారిశ్రామికాభివృద్ధి సాధించిన దేశాలతో సమానమైన స్థాయిని అది అందుకున్నదనీ, మద్రాసు, పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న ఇక్కడచెప్పారు.

సోవియట్ యూనియన్ సాంకేతికరంగంలో సాధించిన అభివృద్ధిని చూచి భారతదేశం నేర్చుకోవలసిన దెంతైనా ఉన్నదని సోవియట్ విదేశీ వాణిజ్యశాఖ అతిథిగా వారంరోజులపాటు పర్యటించడానికి ఇక్కడకువచ్చిన శ్రీ వెంకట్రామన్ తెలియజేశారు. ప్రత్యేకించి గృహనిర్మాణం విషయంలో సోవియట్ యూనియన్ గడించిన అనుభవం, భారతదేశంలో గృహనిర్మాణసమస్యను పరిష్కరించడానికి బాగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు

పి. టి. ఐ. విలేకరితో జరిపిన గోష్ఠిలో శ్రీ వెంకట్రామన్ ఇంకా ఇలా అన్నారు : "మాస్కోలో చూచిన కూర్చుండుళ్ల ఫ్యాక్టరీని నామనస్సుకు జాగాపట్టింది. ఒక్కొక్క దానిలో రెండుమూడు గదులుచొప్పున 120 ఫ్లాట్లుకల ఎరు అంతస్తుల భవనం నిర్మించడానికి వారికి 18 రోజులుమాత్రమే పడుతుందని తెలుసుకున్నాను."

చౌకగాను, శీఘ్రంగాను ఇళ్లు నిర్మించే సోవియట్ పద్ధతి, గృహనిర్మాణాల మంత్రిగా నాదృష్టిని ఆకర్షించిందని శ్రీ వెంకట్రామన్‌తెలార్రు : "లండాలో కూర్చుడు ఇళ్లను నిర్మించడానికి అయ్యే ఖర్చులనుగూర్చి నేను సోవియట్ అధికారులను అడిగాను. ఇది నవి వరంగా పరిశీలించదగు విషయం మన గృహనిర్మాణ పద్ధతులు పురాతనమైనవేకాక, చాలా ఖర్చుతో కూడినవికూడాను మనదేశంలో మురికివాడల నిర్మూలన పథకాలక్రింద ఇలాంటి కర్మాగారం ఒకటి నెలకొల్పుకొనటం ఎంతైనా వాంఛనీయంగా కనిపిస్తోంది." అని ఆయన వివరించారు.

శ్రీ వెంకట్రామన్ ఇక్కడ ఉండగా, భారతదేశానికి కావాలసిన హైడ్రో ఎలెక్ట్రిక్ టర్బైన్‌లు తదితర యంత్రాలు తయారుచేస్తున్న అనేక కర్మాగారాలను మాస్కోలోనా లెనిన్‌గ్రాడ్‌లోనూ కూడా చూచారు. లెనిన్‌గ్రాడ్‌లో ఆయన మెట్రోపాలిటన్ జలవిద్యుచ్ఛక్తి పథకానికి, భక్రా—నంగాల్ విద్యుత్ కేంద్రానికి, భారతదేశంలోని ఇతర జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు కావలసిన యంత్రాలు తయారుచేస్తున్న ఒక కర్మాగారాన్ని తిలకించారు.

సోవియట్ ప్రజలు, భారతీయులవల్ల అమితమైన స్నేహం, ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారని ఆయన తెల్పారు.

శ్రీ వెంకట్రామన్ సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ కుజ్నెట్సోవ్‌ను, వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ స్మెనికోవ్‌ను కలుసుకున్నారు.

ఉత్పత్తి శక్తి

కోయంబత్తూరు, మే 24 :—యంత్రశక్తి, వర్ధనం కావటానికి కల కారణాలను నిర్మూలిస్తే మిల్లు వస్త్రాల మొత్తం ఉత్పత్తిని 10 శాతం పెంచవచ్చునని దక్షిణ భారత మిల్లు వస్త్రాల పరిశోధనా సంఘం తన సభ్యత్వ మిల్లులు 80 పై జరిపిన సర్వే వెల్లడి చేసింది.

ఈ పరిశోధనా ఫలితాలు సంఘం వార్షిక నివేదికలో వెల్లడి చేయబడినాయి.

మిల్లుల పరిమాణం, నగటు మూలు వెంబరు, ఆధునీకరణ స్థాయి మున్నగు అంశాలపై ఇది ఆధారపడి వున్నదని, సముచిత పథకాను వేసుకోవటం లగు వెంబరు మూలను ఎన్నుకోవటం మున్నగు చర్యలద్వారా ఉత్పత్తి శక్తి వర్ధనం కాకుండా అరికట్టవచ్చునని నివేదిక పేర్కొన్నది.

ప్రేలుడు ప్రమాదంలో మరో యిద్దరి మృతి

మదరాసు, మే 24 : గత మంగళవారం నాడు గోవిందప్పనాయక్ పీఠిలోని గిడ్డంగిలో సంభవించిన ప్రేలుడు ప్రమాదంలో మృతుల సంఖ్య యిప్పుడు 15 కు పెరిగింది. వళ్లూకాలి, జనరల్ ఆస్పత్రిలో ప్రవేశపెట్టబడిన వారిలో మంగీలాల్ మొహతా—వయస్సు 25 : కాంతిలాల్ 15 — అనేయిద్దరు వ్యక్తులు యీ సాయంత్రం మరణించారు.

శంకర జయంతి

మద్రాస్, మే 24 : మద్రాసు మైలాపూర్‌లోని శ్రీ శంకరాలయములో పుష్పగిరి పీఠాధిపతులైన శ్రీ మదభినవఉద్దండ విద్యా నృసింహ భారతస్వామి సన్యాసము నే 12వ తేదీనుంచి 21వ తేదీవరకు శ్రీ శంకర భగవత్పాదులవారి అవతారదినోత్సవము సైభవముగాను, భక్తి బాంధవముగాను జరిగినవి. 16 న శంకరాచార్యులవారి విగ్రహమును సర్వ లాంఛనములతో పుష్పగిరి శంకరాచార్యులవారిని పూలతో గింపుగా లీసుకుని వెళ్లారు. ఉత్సవములో భాగముగ గజారోహణము, శ్రీ సూర్య ప్రభావాహనము, రుద్రయాగము ప్రస్థానత్రయ భాష్య పారాయణము, ఆంధ్ర సంగీత ప్రవీణుల సంగీత పారాయణము, ఆంధ్ర సంగీత ప్రవీణుల సంగీత సభలు జరిగినవి.

మదరాసు వార్తలు

కాంగ్రెస్‌లో వెయ్యిమంది పి. ఎస్. పి. సభ్యుల ప్రవేశం

మదరాసు, మే 24 : ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన వెయ్యిమంది పైచిలుకు కార్మికులు, కార్మికనాయకులు తదితరులు నేడు కాంగ్రెస్‌లో చేరారు.

ఈ సందర్భంలో రాయపురంవద్ద ఏర్పాటు చేయబడిన ఉత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ హాజరైనారు. పి. ఎస్. పి. వారిని కాంగ్రెస్ సంస్థలోకి ఆహ్వానిస్తూ కాంగ్రెస్ విధానమైన ప్రజాస్వామిక సామ్యవాదాన్ని విశ్వసించే వారు. కాంగ్రెస్‌కు దూరంగ ఉండరాదనీ తమ లక్ష్యాన్ని సాధించటానికి కాంగ్రెస్‌లో చేరి సమిష్టిగా పనిచేయాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

అడయార్ వద్ద బస్సు ప్రమాదం

మదరాసు, మే 24: ప్రభుత్వ రవాణాశాఖ బస్సొకటి నిన్న ఉదయం, గాంధీనగర్‌లో అడయార్—గిండీరోడ్డుమీద పోతూ, పెద్దకాలువ మీద వస్తున్న ఒకవ్యక్తిని తప్పకోబోయి యత్నించటంలో చెట్టును కొట్టుకున్నది. ఈ ప్రమాదంలో ఒకస్త్రీతో సహా ముగ్గురు గాయపడ్డారు.

బస్సు ముందరిభాగం తుక్కు తుక్కు అయింది. డ్రైవరుకు స్వల్పగాయాలు తగిలాయి.

144 మంది కార్మికుల అరెస్టు

కడలూర్, మే 24: పరోక్షి పోతున్న కార్మికులను అడ్డగించారనే ఆరోపణపై యిక్కడ ఒక ఇంజనీరింగ్ సంస్థకు చెందిన 144 మంది కార్మికులను నెవేలీ పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సంస్థ, యిక్కడ ఒక ఎరువుల కర్మాగారాన్ని స్థాపించటంలో నిమగ్నమై ఉన్నది. కార్మికుల తగాదామూలంగా 500 మంది కార్మికులు మే 18 నుంచి పనిలోకి రావటంలేదని యీ సంస్థ యజమానులు చెప్పినదానినిబట్టి తెలుస్తున్నది.

11 గుడిసెలు దగ్ధం

మదరాసు, మే 24 : తిరువళ్లూరుకు నాలుగుమైళ్లదూరంలోఉన్న పాండూర్‌వద్ద నన్నసంభవించిన అగ్నిప్రమాదంలో 11 పూరి గుడిసెలు దగ్ధమై పోయాయి. మద్రాసు నుంచివచ్చిన రెండు అగ్నిమాపక శకటాలు మంటలను ఆర్పివేశాయి.

క్రీడారంగం

మహారాష్ట్రకు రెండు కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లు

కొల్హాపూర్, మే 24: నేడిక్కడ 13 వ జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలలో పురుషుల, స్త్రీల ఛాంపియన్‌షిప్‌లు రెండింటినీ మహారాష్ట్రీ గెలుచుకొన్నది.

మహారాష్ట్రీ ప్రభుత్వంలో ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ డి ఎస్. దేశాయ్ ట్రాఫీలు అందజేశారు.

ఫైనల్స్ ఫలితాలు:

పురుషులపోటీ— మహారాష్ట్రీ: రైల్వేస్ 19-17 పాయింట్లు.

స్త్రీలపోటీ — మహారాష్ట్రీ: పంజాబ్ 88-25 పాయింట్లు.

ఆరన్, రంగారావులకు ప్రముఖ స్థానాలు

మదాస్, మే 24 మినర్వా టెర్రేరియల్ లాకాలేజిలో జరుగుతున్న కస్టూరికిట్ చెస్ టోర్నమెంటులో ఎనిమిది రవున్డులు పూర్తి అయ్యేటప్పటికి మామ్యవల్ అరన్ ఏడు పాయింట్లతో ముందడుగువేసి వున్నారు. మహారష్ట్రీ ఛాంపియన్ డి. వి. రంగారావు 6½ పాయింట్లు గడించి వున్నారు.

8 వ రవున్డు గేములో ముఖ్యమైనవాటి ఫలితా లిని.

(మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు.)

ఎస్. అరన్: బిరెన్‌బోస్.

డి. వి. రంగారావు: డి. వి. వెంకటరమన్.

కె. వి. శ్రీనివాసులు: జె. బ్రహ్మయ్య.

సి. బాపిరాజు: రెంటాల సుబ్రహ్మణ్యం

పి ఎస్. కామేశ్వరరావు: ఏ. సి. వర్మన్.

బి. పి. మహేశ్వర్: కె. ఎస్. భట్టాచార్య.

కండగుంటలో ఆటల పోటీలు

నరసరావుపేట, మే 23 : నర్సరావుపేట తాలూకా కండ్లగుంటలో యువజన సంఘ ఆధ్వర్యమున ది: 11 నుండి 17 వరకు ఆటలపోటీలు జరిగినవి. వివిధ గ్రామాల నుండి యువకులువచ్చి ఆటలపోటీలలో పాల్గొన్నారు. పురుషులు 5, 6 వేల మంది వాటిని తిలకించినారు.

17 వ తేది సాయంకాలము జరిగిన బహిరంగ సభకు శ్రీ యం. మధుసూదనరావు అధ్యక్షత వహించారు. శ్రీ బద్దుల రాఘవయ్య యువజనసంఘ ఆశయములు తెల్పి నివేదికను సమర్పించిరి. సందేశములను శ్రీ జంపని వెంకట్రావుగారు చదివారు.

శ్రీ ఆర్. గోవిందయ్య బహుమతులు అందజేశారు. అధ్యక్షులు తుదివ్యాఖ్యలతో సభా కార్యక్రమము ముగిసెను - తదుపరి శ్రీరాయిడి వెంకటేశ్వర్లు నిర్వహణలో రాత్రి ఎడ్జన వాట్యమండలి లంకెల బందెలు ప్రదర్శించారు.

శ్రీ పత్రిపాటి రామారావు 'బోడెమ్మ' పంచాంగ శ్రవణం సుబ్బిశెట్టి ఎండూరు లింగయ్యగారిచే మాయల ఫకీరు ఘట్టములు ప్రదర్శింప బడినవి.

ఆటల పోటీలలో గెల్పొందిన వారి, ద్వితీయ స్థానం వహించిన వారి వివరములు.

చెడుగుడు : (1) తురకపాలెం, టీము కెప్టెన్ : శ్రీ పి. రాయన్న (2) దేచ్‌పరం టీము కెప్టెన్: శ్రీ వి. యం. కొండారెడ్డి.

వాలీబాల్ : (6 గురు) (1) సాప్టెటీ టీము 'కండ్లగుంట కెప్టెన్ : శ్రీ పులిజాల రామసుబ్బారావు (2) తురకపాలెం టీము కెప్టెన్ : శ్రీ పి. రాయన్న.

వాలీబాల్ : (డబుల్స్) (1) తురకపాలెం టీము కెప్టెన్ : శ్రీ పి. రాయన్న (2) ఫండ్సు టీము "కండ్లగుంట" కెప్టెన్ శ్రీ కె యల్ నారాయణ.

బాడ్మింటన్: (1) తురకపాలెం టీము కెప్టెన్ శ్రీ యం. డబ్ల్యు శేరయ్య (2) శ్రీ కోడెల లక్ష్మీనారాయణ టీము.

పరుగెత్తుట: (100 మీటర్లు) కండ్లగుంట (1) జి. సుబ్బారావు, (2) కె. ఎల్. నారాయ

సరిహద్దు తగాదాల్లో బలప్రయోగం తగదు

నెహ్రూ-అబోద్ సమిష్టి ప్రకటన

న్యూఢిల్లీ, మే 24:

సరిహద్దు వివాదాల పరిష్కారంలో బలప్రయోగాన్ని సూడాన్ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఫరీక్ ఇబ్రహీం అబోద్ ఖండించారు. సరిహద్దు వివాదంలో ఎవరైనా దుర్రాక్రమణ జరిపితే దుర్రాక్రమణదారును దుర్రాక్రమణకు జరిగిన ప్రాంతంలో ఉండినన్యాయాధిపతి కూడా అయిన అన్నారు. శ్రీ అబోద్ భారత పర్యటన పూర్తయిన సందర్భాన వెలువడిన సమిష్టి ప్రకటనలో ఈ విషయాలు వెల్లడైనాయి.

దీనిపట్ల సూడాన్ భారత-చైనా సరిహద్దు వివరణలో సూడాన్ భారత్‌ను సమర్థించటం మాత్రమేకాకుండా, కొంతలో ప్రతిపాదన విషయాలకూడా భారత వాదాన్ని సమర్థిస్తున్నదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించారు.

సూడాన్ అధ్యక్షుడు, ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాలను మన్నించే సూత్రాన్ని పునరుద్ఘాటించారు. చారిత్రకంగా, స్పష్టంగా నిర్వచింపబడిన రాజ్యాంతరాలను సరిహద్దులను సకరమైనవిగా, అతిక్రమించరానివిగా చూడాలని వారు పేర్కొన్నారు.

సమిష్టి ప్రకటనలోని మరొక ప్రధానాంశం రాజకీయాంతరాలకు మతాన్ని దుర్వినియోగం చేయరాదనేది. భారత్, సూడాన్ దేశాలు రెండూ తటస్థవిధానాన్ని అనుసరిస్తున్నాయని, పొరుగుకు మలస్వేచ్ఛ, సమాన ప్రతిపత్తిని యిస్తున్నాయని ప్రకటన పేర్కొన్నది.

ఇంజనీరింగు సామాన్య, పారిశ్రామిక యంత్రాలు, రసాయనిక పనుములు, ఔషధాలు మున్నగు అనేక భారతదేశపు వస్తువులను కొనుక్కోవటానికి భారత్ సూడాన్‌కు రు 5 కోట్లు బుణాన్ని ప్రతిపాదించింది.

సూడాన్‌కు పాలేతిక, శాస్త్రరంగాలలో సహకారం, సకర్యాలను అందించటానికి ముఖ్యంగా సూడాన్‌లో కొత్త పరిశ్రమం స్థాపనకు పాలేనీ సహకారాన్ని అందించటానికి భారత్ ప్రతిపాదనచేసింది. భారత ప్రతిపాదనకు సూడాన్ అధ్యక్షుడు కృతజ్ఞతలు తెల్పారు. భారత్ సూడాన్ మధ్య మరికొంత పత్తిని దిగుమతి చేసుకునే అవకాశాన్నికూడా సమిష్టి ప్రకటన సూచించింది.

సమిష్టి ప్రకటనలో ఇంకా ఏలా ఉన్నది; ప్రపంచ సమస్యలకు సంబంధించిన విషయాలలో ఉభయుల ధోరణి ఒకటిగానే ఉన్నది. సూడాన్ అధ్యక్షుడు, భారత ప్రధాని మాస్కో సంధి సంపూర్ణ సరాయుధీకరణ, ప్రపంచశాంతి సాధనకు తీసుకున్న గట్టి చర్య అని భావించారు.

తమ తటస్థ విధానాలు ప్రపంచ ఉద్రిక్తత తగ్గటానికి సాయపడ్డాయని ఉభయులు భావించారు. ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని కొత్త స్వతంత్రరాజ్యాలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నందుకు ఉభయులు హర్షాన్ని ప్రకటించారు.

లోకాన్ ఎలాల్లో అరబ్ రాజ్యాలకున్న న్యాయ సమ్మతమైన హక్కులను, పాలస్తీనా శరణార్థులు అను వారి స్వస్థానానికి పంపివేయటాన్నిగూర్చి భారత్ తన మద్దతును పునరుద్ఘాటించింది.

ఆడిస్ అబాబాలో జరిగిన ఆఫ్రికన్ రాజ్యాధిపతుల సమావేశంలో సూడాన్ ప్రవర్తించిన పద్ధతిను భారత్ 'అరబ్ రాజ్యాలు, ఆఫ్రికన్ రాజ్యాలమధ్య వంతెన'గా పేర్కొని శ్లాఘించింది. సూడాన్ భారత్‌లు, ప్రపంచ వ్యవహారాల్లో భారత్ పాగ్వాష్ శాంతియుత కృషికి జోహార్లు అర్పించింది.

ఈ ఏడాది అక్టోబరులో జరుపబడిన తటస్థ రాజ్యాలసభ, 1965 లో జరుపబడిన ఆఫ్రోఏషియా సభల నిమిత్తమై ఉభయులు తమ ఆలోచనలు ప్రకటించారు. ఈ సమావేశాలు ప్రపంచశాంతి, నిరస్త్రీకరణ వ్యాప్తి ప్రచారాలను పెంచటానికి సమిష్టి ప్రయత్నాలను మాత్రమే కాక, ప్రపంచ సమస్యలను గురించి చర్చించుకోవటానికి, ఆఫ్రో ఏషియా సహకార, సమైక్యతకు పెంపొందించటానికి ఉపకరిస్తాయని వారు భావించారు.

దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్షతను ఎత్తివేయాలని ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో కొనసాగుతున్న పలనవాదాన్ని ఉభయులు ఖండించారు. దక్షిణ రొడీషియా, ఏడెన్, దక్షిణలరేబియా, అంగోలా, మొజాంబిక్‌లోని స్వాతంత్ర్యోద్యమాలకు పూర్తి సహకారాన్ని ప్రకటించారు.

అబోద్‌కు పీడ్కోలు

సూడాన్ అధ్యక్షుడు శ్రీ ఫరీక్ ఇబ్రహీం అబోద్ వేటి ఉదయం న్యూఢిల్లీనుండి జారిచ్‌కు బయలుదేరారు. అక్కడనుండి ఆయన స్వస్థలానికి వెళ్లారు. సమావేశముయిన కాయనకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులు త్రివిధదళాలసేనాధిపతులు పీడ్కోలు యిచ్చారు. తుపాకి వందనం, గౌరవదళం జరుపబడినాయి. సూడాన్, భారతదేశాల జాతీయగీతాలను వాయించారు.

అబోద్ భారత్‌కు రావటం ఇది రెండవసారి. మొదటిసారి ఆయన తొమ్మిదేళ్ళ క్రితం భారత్‌కు వచ్చారు.

విమానంలో ఎక్కబోయేముందు ఒక సందేశాన్ని యిస్తూ ఆయన భారతప్రభుత్వ, ప్రజల ఒక సత్ప్రతిభాశీకతో అభ్యుదయ మార్గంలో నడుస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నామని తెల్పారు.

శ్రీ అబోద్ రాష్ట్రపతిని సూడాన్‌కు ఆహ్వానించారని, రాష్ట్రపతి ఆయన ఆహ్వానాన్ని అంగీకరించారని సమిష్టి ప్రకటనలో తెల్పారు. లేదీమాత్రం ఇంకా నిర్ణయం కాలేదు.

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

మీరు పెట్టే డబ్బుకు తగిన విలువ కొనండి మార్కు జిప్ పాజెనర్స్



బాడీ దరకొద్దినయినైనను ఎక్కువ కావచ్చు, పొడవుగల కొనబోకండి. అవి చిరకాలం మనవి కనుక తుదకు వాటికే ఎక్కువ ఖర్చు పెట్టవలసి రాగలదు.

E.KTEL

తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "శ్వేత్ర మోచన్" తెల్లమచ్చలను కొద్దిరోజులలో తొలగించును. సాంఘికసంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.

BIHAR KUSTA KUTIR,(A)
P. O. LALBIGHA (Gaya)

పంటినొప్పి



ఒకే ఒక సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, నీరసపర్చును, నవోత్సాహమును కలిగించును



ఒకే సారిడన్ బిళ్ల వాలును ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు 'రోమ్' తయారు పత్రిక రిప్రిజ్యాలు: వాల్టాస్ లిమిటెడ్

రాజధాని వార్తలు

భజరంగ్ మిలుల తగాదాలో జోక్యం

సంజీవయ్యకు విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 23 : గుంటూరు భజరంగ్ జనుము మిల్లుల వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించటానికి కేంద్ర కార్మిక, ఉద్యోగశాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్య స్వయంగా జోక్యం కల్గించుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధివర్గం శ్రీ సంజీవయ్యను కలుసుకున్నది. ప్రతినిధివర్గంలో కార్యదర్శి శ్రీ ఎన్.సత్యనారాయణరెడ్డి, శ్రీ కె. ఎన్. నాగయ్య ఎం.ఎల్.ఏ., శ్రీ వి. కృష్ణ ఎం.ఎల్.ఏ. ఉన్నారు.

ఈ మిల్లు కార్మికులు కేంద్ర వేతన నిర్ణయమండలి నిర్ణయాలను అమలు చేయాలని కోరుతూ గత 83 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ వివాద పరిష్కారానికి కార్మిక, యాజమాన్యవర్గం ప్రతినిధులను సమావేశపరచాలని శ్రీ సంజీవయ్యకు ప్రతినిధివర్గం సూచించింది. ఈ చర్చలు విఫలమైతే ప్రభుత్వం శాసనంద్వారా వేతన నిర్ణయమండలి సిఫార్సులను అమలుచేయించాలనికూడా కోరింది. అవసరమైతే అటువంటి చర్యను తీసుకోవటానికి వెనుకాడమని మంత్రి హామీ ఇచ్చారు.

వరకట్న నిషేధం

హిందూ మజ్దూర్ సభ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 23 : వరకట్నం, తదితర సాంఘిక దురాచారాలను నిషేధించటానికి పోరాటం జరుపవలసిందిగా హిందూ మజ్దూర్ సభ ఉపాధ్యక్షుడు శ్రీ బి.ఎస్. మహాదేవ్‌సింగ్ అఖిలభారతీయ క్షత్రియ మహాసభ సభ్యులకు సూచించారు.

ఆదివారంనాడు ప్రతాపగిరిజేటీ వద్ద మహాసభ బహిరంగ సమావేశం జరిగింది. అందులో ఆయన మాట్లాడారు.

హైదరాబాదులోని రాజపుట్ సభ అధ్యక్షుడు శ్రీ తులజసింగ్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షుడు శ్రీ రంజిం సింగ్ ప్రభృతులు మాట్లాడారు. కార్యదర్శి శ్రీ కె. శివన్‌సింగ్ వందనసమర్పణ కావించారు. సోమవారంనాడు మహాసభ కార్యవర్గం భారత సమస్యలో కాశ్మీర్ చేరిక సకరమైనది. తిరుగులేనిది అని తెల్పే తీర్మానాన్ని ఆమోదించింది.

ఏప్రిల్‌లో 7 ప్రయివేటు కంపెనీల నమోదు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 24 : 1964 ఏప్రిల్ నెలలో టార్నస్ ప్రొడక్ట్స్ ప్రయివేటు లిమిటెడ్ (రు 50 లక్షల పెట్టుబడి) అనే పెద్ద ప్రయివేటు కంపెనీ, మొత్తం రు 21,40,000 పెట్టుబడికల మరో ఆరు ప్రయివేటు కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో నమోదైనాయి. ఒక ప్రభుత్వ కంపెనీ తెనాలి శ్రీ వెంకటేశ్వర రైస్ ఫ్యాక్టరీ లిమిటెడ్, మరో రెండు ఫ్యాక్టరీలను ఎవరకు రద్దు చేశారు. ఒక ప్రయివేటు కంపెనీ పేరు రిజిస్టరునుండి తొలగింపబడ్డది. ఒక ప్రయివేటు కంపెనీ కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రయివేటు లిమిటెడ్' ప్రభుత్వకంపెనీగా మారింది.

వరంగల్లు జిల్లా కాంగ్రెసు సంఘం

నూతన కార్యవర్గం

హైదరాబాద్, మే 24 : వరంగల్లుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు శ్రీ వి.వెంకటరెడ్డి ప్రకటించారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గము :——అధ్యక్షుడు : శ్రీ వి.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు : శ్రీ జి.రామలింగం, శ్రీ పి.ఉమారెడ్డి, కార్యదర్శులు : శ్రీ తిరుపతిరెడ్డి, శ్రీ సత్తిరెడ్డి, సభ్యులు : శ్రీయుతులు పి.ధర్మారెడ్డి, రావూరి వీరయ్య, కె.సుదర్శన్, కె.లక్ష్మారెడ్డి, పి.సోమనరసింహారెడ్డి, ఇ.జనార్దనరెడ్డి, ఆర్.ముకుందరెడ్డి, హెచ్.వెంకట్రామ నరసయ్య, గోపాల సుబ్బరాజు, శ్రీమతి కె.కనకరత్నమ్మ.

ఈ క్రింది వారిని జిల్లా కాంగ్రెసు జనరల్ బాడీ సభ్యులుగా చేర్చుకునారు. :

శ్రీయుతుల జి. రామలింగం, రావూరి వీరయ్య, కె.జగన్నాథరెడ్డి, పి. ఉమా రెడ్డి, ఆర్.ముకుందరెడ్డి, గోపాలసుబ్బరాజు కె.నారాయణ, జి.సత్తిరెడ్డి, పి.కట్టయ్య, జగన్నాథరావు, అమరనాథం, నరసింహారావు, పి.కొర్నెలు, శ్రీమతి శ్యామలాదేవి.

రేడియోలో ఆదిభట్ల శతజయంత్యుత్సవాలు

హైదరాబాద్, మే 23 : నిన్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం వద్ద హైదరాబాద్—విజయవాడ కేంద్రాల సమిష్టి కార్యక్రమ సలహా సంఘం సమావేశమైంది. ఆకాశవాణి డైరెక్టర్—జనరల్ శ్రీ బి.పి.భట్ అధ్యక్షత వహించారు.

శ్రీ భట్ మాట్లాడుతూ 5 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పటంతో, హైదరాబాదులో కొత్త స్టూడియోలనునిర్మించటంతో ఈ ప్రసారాలు వినిపించే ప్రాంతం విస్తరింపబడుతుందని తెల్పారు.

ఆదిభట్ల నారాయణదాసు శతజయంత్యుత్సవాల సందర్భంలో ఆయన జీవిత విశేషాలతో ఒక విశేష కార్యక్రమం రూపొందించబడుతున్నదని, శ్రీ సామగంటి లక్ష్మీనరసింహం, శ్రీ ఆచంట సాంఖ్యాయనశర్మ శత జయంత్యుత్సవాల సందర్భంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించే విషయాన్నికూడా ఒలోచిస్తున్నారని శ్రీ భట్ తెలిపారు.

నేటి సమావేశంలో డైరెక్టరు—జనరల్ హైదరాబాద్, విజయవాడ కేంద్రాల డైరెక్టర్లు కాక శ్రీయుతులు డి.రామానుజరావు, దంటు భాస్కరరావు ఎం.ఎల్.ఏ. డాక్టర్ వంశీధర్ విద్యాలంకార్, వప్పు రామాచార్యులు, ఎం.వి.పావన్నగుప్తా, ప్రొఫెసర్ ఫారూన్‌ఖాన్ షేర్వాణి ఎం.ఎల్.ఏ., సి.రామస్వామి నాయుడు, అబ్బూరి రామకృష్ణారావు, శ్రీయుతులు ఐ.సరస్వతీదేవి ఎం.ఎల్.సి. డి. హేమలతాదేవి ఆనందరావు, సి.అమ్మనరాజా ఎం.పి. వై.సీతాకుమారి పాల్గొన్నారు.

తెలుగుసంఘం హర్షం

హైదరాబాద్, మే 23 : ప్రముఖ కాంగ్రెసు వాదియైన శ్రీ లోట రామస్వామిని మంత్రివర్గంలో చేర్చుకున్నందుకు రాష్ట్ర యువ తెలుగు (బలిజ) మహాజన సంఘం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, శాసన కాంగ్రెసు పక్షం నాయకుడు శ్రీ ఎస్.నంజప్పకెడ్డికి కృతజ్ఞతలు తెల్పుతూ ఒక ప్రకటన చేసింది.

కాపు, మున్నూరు కాపు తదితర కులాలకు చెందిన ప్రతిభావంతులనుకూడా మంత్రివర్గంలో చేర్చుకోవాలని ప్రకటన కోరింది.

విజయవాడ పట్టణ కాంగ్రెసు సంఘం

అధ్యక్షుడుగా శ్రీ బి. ఎస్. రాజు ఏకగ్రీవ ఎన్నిక

విజయవాడ, మే 24 : ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎస్ రాజు నేడు విజయవాడ పట్టణ కాంగ్రెసు సంఘ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

విజయవాడ పట్టణ కాంగ్రెసు సంఘము పోరా పెంచబడింది. నేటినుండి పట్టణ కాంగ్రెసు సంఘానికి పట్టణ కాంగ్రెసు సంఘం పోరా యివ్వబడింది.

శ్రీ బి. ఎస్. రాజు పేరును శ్రీ దార్ల వెంకటేశ్వరరావు ఎం. పి.) ప్రతిపాదించగా శ్రీ బాయన వీరరాఘవరావు బలపరచారు.

పట్టణ కాంగ్రెసు సంఘం కార్యవర్గానికి సభ్యులను ఎన్నికలను నామినేట్ చేసేందుకు శ్రీ రాజుకు అధికారమిస్తూ తీర్మానించబడినది.

కలకత్తా ముస్లిమ్‌లతో మహావీర్ త్యాగి చర్చలు

మతకలహాలలో నష్టపడ్డవారికి పునరావాసం

కలకత్తా, మే 24: కేంద్ర పునరావాసమంత్రి శ్రీ మహావీర్ త్యాగి నేడు కలకత్తాలోని కొంతమంది ప్రముఖ ముస్లిమ్ నాయకులను కలుసుకుని వారితో గత జనవరి మతకలహాలలో దెబ్బతిన్న అల్పసంఖ్యాకుల పునరావాసానికి తీసుకుంటున్న చర్యలనుగూర్చి చర్చించారు.

సమావేశానంతరం శ్రీ త్యాగి పి. టి. ఐ విలేఖరితో మాట్లాడుతూ ముస్లిం నాయకులు ఈ పునరావాస చర్యలపట్ల సంతృప్తిని వెలిబుచ్చారని చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ శరణార్థులకు ఉచిత వసాయం చేయటం ప్రభుత్వ నిధానమని, అయితే మారేంలోని అల్లర్లలో చెల్లాచెదురైన వారి విషయంలోకూడా అంతే ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, మళ్లా వారు నిర్భాగ్యులు కాకుండా తగుచర్యలు తీసుకుంటామని శ్రీ త్యాగి తెలా రు.

ఏ సందర్భంలోకూడా శాంతి సామరస్యాలకు దెబ్బతగులనీయరాదని దీనిని బాధితుల సమస్యగా పరిగణించి కృషిచేయాలని చర్చలో పాల్గొన్న ముస్లిమ్‌లంతా ఏకగ్రీవంగా ఆమోదించారని ఆయన చెప్పారు.

ముస్లిం నాయకుల హామీ

ఈ ముస్లిం నాయకులు అల్పసంఖ్యాకుల పునరావాసానికి తీసుకున్న చర్యలకు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెల్పుతూ ఒక ప్రకటన చేశారు. రాష్ట్రంలో మతసామరస్యాన్ని నిలబెట్టటంలో ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలియజేశారు.

మధ్యాహ్నం శ్రీ త్యాగి ఫూల్‌బగన్, కాలాబగన్, సాహెబ్ బగన్, లీచిగఫ్ ముస్లిం ప్రాంతాలను సందర్శించారు.

ఆయనవెంట రాష్ట్ర పునరావాసమంత్రి మిస్ అవామెటీ, రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులు వెళ్లారు.

మత కలహాల్లో నష్టపడిన వారికి చవుక అద్దెలకు యివ్వబడిన అనేక అంతస్తుల కొత్త భవనాన్నికూడా శ్రీ త్యాగి సందర్శించారు.

రేపు ఉదయం ఆయన ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్‌తో చర్చలు జరుపుతారు. సాయంత్రము విమానంలో తిరిగి ఢిల్లీ వెళ్లారు.

గయానా స్వాతంత్ర్యానికి వేరు పురుగులు

జాతి విద్వేషాన్ని విసర్జించాలని ప్రజలకు ప్రధాని జగన్ ఉద్బోధ

జార్జిటౌన్, మే 24 : పరదేశీయులకుతంత్రాలు ప్రతికూల పక్షస్థుల స్వాధీనత్వం, పెంకెతనం బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం రాకుండా అడ్డుపడ్డాయని ప్రధాని చెడ్డీ జగన్ అన్నారు.

అను పీపుల్స్ ప్రోగ్రెసివ్‌పార్టీ, తరుచూ నాశనంచేయటానికి బ్రిటన్ పన్నుగడలు పన్నుతున్నదనీ, దేశంలో జాతివైషమ్యాన్ని రెచ్చగొట్టేందుకు అమెరికా బంగారాన్ని కుమ్మరిస్తోందనీ ఆయన ఆరోపించారు.

ఇటీవల చెలరేగిన జాతిఘర్షణ, దౌర్జన్యాలను పురస్కరించుకొని రేడియోద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ శ్రీ జగన్ ఇంతవరకూ అన్నారు. పీపుల్స్ ప్రోగ్రెసివ్‌పార్టీ గద్దెనెక్కిన తర్వాత జాతి విద్వేష విభేదాలు ఆధారంగా నిర్మించిన సంస్థలు అంతరించాయి. కాని మళ్లీ ఇప్పుడు బ్రిటన్ మనవెర్పాని పెడుతున్న దామాషా ప్రతిపత్తిలో ఈ దుష్టశక్తులు చల్లగా తలెత్తుతున్నాయి. అమెరికాబంగారం వీటిని పెంచి పోషించుతున్నది. జాతీయ కళల గురించి నేను కన్నకలలు అన్నీ పగటికలలై పోయాయి.

ఈ జాతి విద్వేష విభేదాలను మనం ఎంత త్వరగా అంతంచేసుకొంటే అంత మంచిది. వీటిని రెచ్చగొట్టే, పురికొల్పే మనుషులను గానీ, వ్యక్తులనుగానీ ప్రభుత్వం సహించి పూరుకోదు. ఇది మా రాజకీయవాదులకు సంబంధించిన విషయం మాత్రమేకాదు. మీ కందరికీ సంబంధించిన విషయం మనంఅందరం బుజాలు కలసి నలిచి దీని నిర్మూలనానికి పోరాడాలి. దేశంలో శాంతి సమైక్యతలు సాధించేందుకు నేను ఎవరినైనా సరే, ఎక్కడైనా సరే ఢిల్లీ కలుసుకోవటానికి సిద్ధం.

ధక్కా, మే 24 : (కిందటివారం ధక్కా) గస్తీగా, ఫరీద్‌పూర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో తుపాను చెలరేగిన పరిణామగా ఇద్దరు మరణించారని, మరో 30 మంది గాయపడ్డారని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది. రు 2 లక్షల ఖరీదైన ఆస్తి నష్టం సంభవించింది.

ఎగ్జామినర్లలోపాలవల్ల విద్యార్థుల ఓటమి

ఆగ్రా, మే 24: పబ్లిక్ పరీక్షలో తప్పుతున్న విద్యార్థులపరాజయానికిపూర్తిగా వారే బాధ్యులుకారు. కొందరు తమ అధ్యాపకులు, ఎగ్జామినర్లు చేసే తప్పులవల్ల పరీక్షల్లో తప్పుతున్నారు.

దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో విద్యాబోర్డులలో 20 విళ్ళకుపైగా ఎగ్జామినర్‌గా ఉన్న ఇచ్చుటి ప్రముఖ ప్రొఫెసర్ ఒకరు సర్వేను జరిపి ఈ ఫలితాలను వెల్లడి చేశారు.

తప్పుతున్నవారిలో 64 శాతం మందికి పాఠ్యవిషయం తెలియకపోవటంవల్ల తప్పుతున్నారు. అయితే మిగతా 24 శాతం మంది తప్పటానికి ప్రశ్నపత్రాలలో తప్పులు ఉండటం, విద్యార్థుల జవాబులను దిద్దటంలో అవకతవకలు ఉండటం కారణాలని ప్రొఫెసర్ పేర్కొన్నారు.

జవాబులను సరిగా దిద్దితే తప్పేవారిసంఖ్య ప్రస్తుతం ఉన్న 20 శాతానికి బదులు సుమారు 12 శాతం ఉంటుందని ఆయన లెక్కలతోసహా చూపించారు.

ఆయన మదింపు ప్రకారం విద్యార్థులు (వాసే జవాబల్లో 58 శాతం అవసరమైనది. 32 శాతం అవసరమైనది, మిగతాదిపూర్తిగా తప్పు,

మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యేవారు (వాసేదానిలో 70 శాతం అవసరమైనది, 27 శాతం అవసరమైనది, 3 శాతం తప్పుగా ఉన్నట్టు ఆయన తెల్పారు.

కొందరుమంది విద్యార్థులు, ముఖ్యంగా మొదట్లు సాంకేతికపదాలకు, సూక్ష్మమైన ఆంగ్లపదాలను వాడకపోవటప్పుడుకూడా ఆంగ్లపదాలకుబదులు హిందీపదాలను వాడినట్టు ఆయన చెప్పారు.

హిందీని (వాసేటప్పుడుకూడా భాషలో ఎన్నో తప్పులు ఉంటున్నాయి. సగటున సుమారు 21 శాతం విద్యార్థులు హిందీలో తప్పవాక్యాలను, అసంపూర్తి వాక్యాలను (వాస్తున్నారు. (నాసెన్)

ట్యూబ్స్ & మాలియబిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : 6, ఆర్మీనియన్ వీధి, పి. బి. నెం. 1748, మద్రాసు - 1.

తంతి: "GALVANIZE" టెలి: 23901

* టాటా/ఎస్. & ఎల్. పైపులకు స్టాకిస్టులు
* ఆల్‌కథీన్ పైపులకు మద్రాస్ స్టేటులో ముఖ్య స్టాకిస్టులు
* 'సయాగరా' ఫిషింగ్ నీడిల్స్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

జంషెడ్‌పూరు నందు గల ది ఇండియన్ ట్యూబ్ కంపెనీ (1953) లిమిటెడ్, కలకత్తా వారి వర్క్స్ నుండి సప్లయి అయి పొందిన వాగన్ బరువుల ఆర్డర్లు మాద్వారా తెప్పించుకొనిన యెడల మేము ప్రత్యేక డిస్కౌంటు యివ్వగలము.

మీరు అడిగిన ప్రతి విషయము వెంటనే గమనింపబడును.

బ్రాంచీలు :

బెంగుళూరు | కొచ్చిన్
సికిందరాబాదు | మంగుళూరు
విజయవాడ | కోయంబత్తూరు

నాగార్జునసాగర ప్రాజెక్టు (ఆనకట్ట)

టెండరు నోటీసు

ఈ క్రింద వివరింపబడిన పని చేయుటకు సూపరింటెండింగు యింజనీరు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నెంబరు 11, నాగార్జున సాగరు డాము, విజయపురి వార్తు, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 25-6-1964 సాయంత్రము 4 గంటలవరకు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, ఆంధ్రరాష్ట్రము లేక కేంద్ర ప్రభుత్వము లేక యితర రాష్ట్రాలలో రిజిస్టరు అయిన 'ఎ' క్లాస్ కంట్రాక్టర్లు నుండి సీల్డు టెండర్లు తీసుకొనబడి, అదేదినము సాయంత్రము 4-15 గంటలకు తెరవబడును.

టెండరు షెడ్యూలు మరియు యితర డాక్యుమెంట్లు కావలసినవారు పైన తెలిపిన వారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు గంటలలో లేదా 1-6-1964 నుండి 20-6-64 వరకు ఒక్కొక్క సెట్టుకు రు. 25-50 న.పై. చెల్లించి పొందవచ్చును.

పని పేరు	ఎర్నెస్టు డిపాజిట్టు మొత్తము	పూర్తి చేయవలసిన కాలము	కాంట్రాక్టు పద్ధతి
కుడి ఎడ్డు డామునకు మట్టి త్రవ్వుట, తీసికొని పోవుట.	రు. 40,000/-	15 నెలలు	లంప్‌సమ్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

షార్ట్ టెండరు నోటీసు

క్రింద తెలుపబడిన వివిధ పనులుచేయుటకు వేరువేరు కవరుయందు సీల్డు టెండర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ.పి.యస్.ఆర్.టి.సి., సర్యారపురము, విజయవాడ-1 వారిచే రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి 5-6-1964 వ తేది సా॥ 3 గంటలవరకు అందుకొనబడును. అదేదినం సా॥ 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

వరుస నెం.	పని వివరము	కాంట్రాక్టు పెట్టు	టెండరు షెడ్యూలు వెలువ	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టు
1.	విజయవాడ – విజయవాడ బస్‌స్టేషన్ వద్ద పోస్టాఫీసు కట్టుట. ...	రు. 2	రు. 5-10	రు. 317/-
2.	భీమవరంవద్ద 30'×80' ట్యూబులర్ స్ట్రక్చర్ (డిపో ఆఫీసులు మినహా) బస్‌స్టేషన్ కట్టుట (మెసరి పనులు)	రు. 2	5-10	421/-
3.	విజయవాడ, రీజనల్ వర్క్‌షాపువద్ద ఆస్-లో డింగు ప్లాట్‌ఫారమునకు తారీ పనులు. ...	రు. 2	5-10	211/-
4.	జగ్గయ్యపేట : యార్డుకు సోలింగ్, మెటలింగ్ మరియు మ్యుర్రమింగ్ పనులు చేయుటకు. ...	రు. 2	5-10	473/-

టెండరు షెడ్యూలు కావలసినవారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ.పి.యస్.ఆర్.టి.సి., విద్యాధరపురము, విజయవాడ వారి ఆఫీసులో 16-5-64 నుండి ఖరీదు చెల్లించి లేక మనీ యార్డరుద్వారా పంపి పొందవచ్చును. (సం) ఐ. వి. వేణుగోపాలరావు,
ఎగ్జిక్యూటివు ఇంజనీరు, విజయవాడ.

అలసట పోయి
హుషారు కలగాలంటే...



మీరూ అంగీకరిస్తారు

టాటా-ఫిన్లే టీ

సాటిలేని టీ!

టాటా-ఫిన్లే టీ కంటె తృప్తికరమైన టీ ఉండదు! ఇందుకు కారణాలు:—

తాజా టీ

తాజాగా వుండుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో సురక్షితముగా భద్రపరచుతారు.

పరిమళమైన టీ

అతి సుసంస్కృతమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోసుల మైన ఆకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

ఉత్తమ టీ

టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు. కనుకనే ఈ టీ చక్కగా, రుచికరంగా వుంటుంది.

టాటా-ఫిన్లే టీ త్రాగండి; ఆనందము అందుకోండి!

ఈ క్రింది రకాలలోను, ప్యాకింగ్స్‌లోను టాటా-ఫిన్లే టీ దొరుకుతుంది:—

ప్రెస్టిజ్ డార్జిలింగ్ – సుందరమైన టిన్
లలిత్ – బంగారు రంగు ప్యాకెట్
మిలాప్ – పెండి రంగు ప్యాకెట్
బహదూర్ – నారింజ రంగు ప్యాకెట్
షాన్ – నీలి రంగు ప్యాకెట్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ వైశాఖ శుద్ధ పూర్ణిమ 1964 నం॥ మే 26 మంగళవారం మం॥ పూర్ణిమ ప. 2-59; అనూరాధ రా. 12 52; వర్జ్యం లేదు

ఇ॥ పాడ్యమి మే 27 బుధవారం బు॥ పాడ్యమి సా 5 31, జ్యేష్ఠ రా. 3 59; వర్జ్యం ఉ. 7-12 ల 9-0 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
వరవరి యుపకారమును, లన మనంబునకగు దా
నొరులకు నది సేయకువిని
పరాయణము పరమధర్మమదెమీ కెలన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ వైశాఖ శుద్ధ పూర్ణిమ
మంగళవారం

సంయుక్త ప్రకటన

సూడాన్ అధ్యక్షుడు శ్రీ అబోద్ ఐదురోజులపాటు మనదేశంలో గడపిన అనంతరం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో కలసిచేసిన సమష్టి ప్రకటనలో, ఇరుగుపొరుగు రాజ్యాలతో సరిహద్దు వివాదాలలోనూ, అంతర్జాతీయ సమస్యలలోనూ భారత వైఖరిని సంపూర్ణంగా బలపరచడం ఈ దేశంలో ప్రతిఒక్కరూ ఎంతో హర్షించతగ్గ విషయం. మరొక ప్రముఖ అరబ్ రాజ్యం మద్దతును ఇంత నిర్నిబంధంగా సాధించగలిగిన భారతప్రభుత్వం కూడా అభినందనపాత్రం.

ఈ సమష్టి ప్రకటనలో అధ్యక్షుడు అబోద్ సరిహద్దు భూభాగాలకు సంబంధించిన తగాదాలలో బలప్రయోగం తగదని ఖండించారు; బలప్రయోగంతో భూభాగాన్ని కాజేసిన సందర్భంలో, దురాక్రమణదారు దురాక్రమణ ఫలితాన్ని భుక్తం చేసుకోకుండా మూడాలని హెచ్చరించారు. ఆదినుంచీ భారతప్రభుత్వం తానను సరించదమేగాక, ఇతరులకుకూడా చెబుతూవచ్చిన విధానమే ఇది. చైనాతో తగాదా విషయంలో కూడా వివాదాన్ని శాంతియుతంగా తేల్చుకోడానికి శాయశక్తులా ప్రయత్నించింది. ఐనా, చైనా భారతదేశంపై పచ్చిదురాక్రమణజరిపి ఇటు తూర్పున నీఫా లోనూ అటు పశ్చిమాన లడక్ లోనూ విశాల భారత భూభాగాన్ని ఆక్రమించుకుంది కొలంబోరాజ్యాలు గౌరవప్రదమైన చర్చలకు వీలుగా చేసిన ప్రతిపాదనలను తృణీకరించి, భారత భూభాగంలో ఇంకా తిష్ఠవేయడం ద్వారా దురాక్రమణ ఫలితాన్ని శాశ్వతంగా భుక్తం చేసుకోవాలని చూస్తున్నది. సరిహద్దు వివాదాలలో బలప్రయోగం త్యజించాలంటూ ఆ వివాదాలను తేల్చుకోగల మార్గాలను సూచిస్తూ, సోవియట్ యూనియన్ ప్రపంచ రాజ్యాలకు చేసిన ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించి, బలంగలవాడిదే రాజ్యమన్న సిద్ధాంతాన్ని ఇతరులుకూడా అనుసరించాలని ప్రేరేపిస్తోంది. ఇటువంటి పరిస్థితిలో సూడాన్ అధ్యక్షుడు భారత, రష్యాల వైఖరిని బలపరుస్తూ, చైనాను నిష్కర్షగా ఖండించారంటే ఆశ్చర్యం లేదు. శ్రీ అబోద్ మరొక అడుగు ముందుకు వెళ్ళి, అసలు చారిత్రకంగా ఏర్పాట్లు, ఖచ్చితంగా నిర్ణయమై ఉన్న సరిహద్దులని పిమయిలలో ఎలాగంటి ప్రేమ పెట్టితగదని అంటూ, ఈ వివాదంలో అనుసరిస్తున్న ఎంథాదేగాక, అసలు ఈవివాదాన్ని లేపి నందుకు కూడా చైనాను పరోక్షంగా గర్హించారు. ఇటీవల రెండు నెలలపాటు అరబ్, ఆఫ్రికన్ రాజ్యాలలో పర్యటించి వాటి అండదండల విషయంలో గట్టి ధీమాతో ఉన్న చైనా ప్రధానికి ఇంతకిన్నా కనువిప్పు ఏం కావాలి? అలాగే పాకిస్తానను కూడా శ్రీ అబోద్ ఏమాత్రం మన్నించలేదు. రాజకీయ ప్రయోజనాలకు మతాన్ని మతాభిమానాన్ని ఉపయోగించుకోడం తప్పు అని ఖండించారు. ప్రపంచంలో ముస్లిం రాజ్యాలనేకంఉన్నప్పటికీ, ఇస్లాం ధర్మసూత్రాలను పాకిస్తాన్ కన్నా ఇనుమిక్కిలి గౌరవిస్తున్నప్పటికీ, ఏదేశమూ పాకిస్తాన్‌లా మతసిద్ధాంతాల ప్రాతిపదికపై రాజ్యాంగాన్ని, రాజ్యవ్యవస్థను నిర్వహించడంలేదు. కాశ్మీర్ కోసం భారతదేశంతో పాకిస్తాన్ తగాదాపడుతున్నా, హిందువులను నానాహింసలపాలు చేసి దేశంనుండి తరిమివేస్తున్నా మతదురభిమానం తప్ప మరొక కారణంలేదు; కాగా మతాన్ని రాజకీయాలకు వినియోగించరాదన్న అబోద్ విమర్శ, కాశ్మీర్ తదితర విషయాలలో పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలకు పెద్ద చెంపపెట్టు. చైనా పాకిస్తాన్లు రెండూ సందర్శించి వచ్చిన తరువాతే, అబోద్ నెహ్రూతో కలసి ఈరకమైన ప్రకటన చేశారంటే, చైనా యుద్ధసైనికశక్తి ప్రభావంగాని, పాకిస్తాన్ ముస్లిం రాజ్యమన్న మతాభిమానంగాని ఆయన పైన పని చేయలేదు. అది ఆయన లౌకికదృష్టికీ, నిష్పాక్షిక పరిశీలనా శక్తికి నిదర్శనం.

సూడాన్ ఏమంత చిన్న దేశంగాదు. వైశాల్యంలో భారతదేశంలో మూడువంతులు పైగా ఉంది. అరబ్, ఆఫ్రికన్ ప్రజా సమ్మిశ్రితం. అటువంటి రాజ్యం అధినేత భారత్‌కు పరిపూర్ణమైన మద్దతు ఇవ్వడంవల్ల, తిలమ్మా అరబ్ ఆఫ్రికన్ రాజ్యాలపైకూడా దాని ప్రభావం ఉంటుంది. పోతే భారతదేశం కూడా ఈమూడిరి అవకాశాలను సద్వినియోగం చేసుకొనేందుకు గట్టి ప్రయత్నంచేయాలి; పాలస్తీనా అరబ్ కాండంశీకుల సమస్య, జోర్డాన్ నదీజలాల సమస్యల విషయంలో అరబ్‌లను భారతదేశం పూర్తిగా బలపరచడంతో మనపట్ల అరబ్ రాజ్యాలపైఖరి చాలామటుకు మెరుగైంది. దీనిని మరింత పదిలం చేసుకోవాలంటే, ప్రచారం ఒక్కటే చాలదు. ఇప్పుడు సూడాన్ అభివృద్ధితో దృఢపడిన చిన్న ప్రజాస్వామ్య రాజ్యాలకు వీలున్నంతలో ఆర్థికంగా, సాంకేతికంగా సహాయపడటంకూడా అవసరం.

సంతంత్రపార్టీలో ఇతర పక్షాల చేరిక

రాజాజీ ఆశాభావం

మద్రాసు, మే 25: కాటేపల్లి స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగి ప్రస్తుత రాష్ట్ర వ్యవహారాలపై ఎం. ఆర్. మసాని పార్టీకి కొత్త సభ్యులను చేరివిగా నేర్చుకోవాలని చేసిన సూచనకు పార్టీ అధ్యక్షుడు శ్రీ సి. రాజగోపాలాచారి అంగీకరించలేదు.

అట్టి పద్ధతిలో కొత్త వారెవ్వరూ చేరవి అభిమానం ఉన్నవారు ఎలాగూ వస్తారని రాజాజీ వ్యాఖ్యా నించారట.

మద్రాస్ రాష్ట్రంలో అన్ని అటువంటి కార్యక్రమాలు తమ పెట్టుబడులు మూలధనాలు అయిన అర్థశాస్త్రం సమర్థతగల బ్రాహ్మణులే సభ్యత్వంలోనికి ఉద్రేకపడుతారని ఆయన వ్యాఖ్యానించినట్లు అధికార్యాల ద్వారా తెలుస్తున్నది.

డి. ఎం. కె., జనసంఘం, అకాలీదల్ వంటి తుదకు స్వతంత్రపార్టీలో చేరిపోగల వనే ఆశాభావాన్ని రాజాజీ వ్యక్తపరిచారు.

బుదారం గ్రామంలో పోలీసు కాల్పులు

పంచాయతీ ఎన్నికలపై రెండువర్గాల ఘర్షణ

వరంగల్, మే 25: ముంగిలి లూకా బుద్దారం గ్రామంలో గత శుక్రవారంనాడు అల్లరికి దిగిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు గాలిలోకి తుపాకి కాల్పులు జరుపవలసి వచ్చిందని ఇక్కడి కందిన అధికారవార్తలను బట్టి తెలుస్తున్నది.

పోలీసుల లాఠీఛార్జి జరిపారు. ఎవ్వరూ గాయపడలేదు. కాని అల్లరికి దిగిన గుంపు రాళ్లు రువ్వినవలితంగా ముగ్గురు పోలీసులతో సహా మొత్తం 6 మంది గాయపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు 16 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

వరంగల్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆ గ్రామానికి వెళ్లి అక్కడికక్కడే దర్యాప్తు జరిపి వచ్చారు. అయిన చెప్పినదానినిబట్టి క్రింది సంగతులు తెలుస్తున్నవి.

పంచాయతీ ఎన్నికలపై రెండువర్గాలమధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా ఈ సంఘటన జరిగింది. ఒక వర్గంవారు పూర్తిగా పెద్ద నుర్వర్గం వారుకూడా దాడిజరిపి ఆయనను కొట్టారట గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బలప్రయోగం కల్పించుకోగా, అగుంపు వారు పోలీసులపై రాళ్లు రువ్వారట. అప్పుడు పోలీసులు లాఠీఛార్జి జరిపి, ఆతరువాత గాలిలోకి కాల్పులు జరిపారు.

నందా - హబీబుల్లా ఖాన్ చర్చలు

జూన్ మాసాంతంలో

రావల్పిండి, మే 24: భారత్, పాకిస్తాన్‌లతో అలీనత కార్యక్రమ నిర్వహణ విషయమై చర్చలు కొనసాగించేందుకు భారత దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా జూన్ మాసాంతంలో రావచ్చునని పాకిస్తాన్ దేశీయాంగమంత్రి శ్రీ హబీబుల్లాఖాన్ నేడిక్కడ సూచించారు.

చర్చలు ఈపాటికే ప్రారంభంకావలసింది. అబ్దుల్లా కథల్లో వాయిదాపడినవి.

చర్చలు జయప్రదంకావాలని తాను కాంక్షిస్తున్నట్లు శ్రీ హబీబుల్లాఖాన్ తెలియజేశారు.

శరణార్థులవాడ రెవిన్యూమంత్రి తనిఖీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 24: రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి అదిలాబాద్ జిల్లా కలెక్టరు, బొగ్గుగనుల అధికారులతోపాటు మే 21వ తేదీన అదిలాబాద్ జిల్లాలోని రామకృష్ణపూర్‌లోశరణార్థులవాడనుసందర్శించారుఅక్కడ సుమారు 100 కుటుంబాల తూర్పు పాకిస్తాన్ శరణార్థులకు నివాసం కల్పించారు.

స్థానిక అధికారులు, బొగ్గుగనుల అధికారుల చేసిన ఏర్పాట్లు మంత్రికి సంతృప్తిని కల్గించాయి.

పి. వి. జి. రాజు పరిస్థితి

ఫతేగర్, మే 24: ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజు ఆరోగ్య స్థితిలో ప్రాతిపదికమైన మార్పేమీ లేదు, పరిస్థితి మెరుగు అవుతున్న జాడ కొద్దిగా కనిపించిందని నేటి సాయంత్రం వెలువడిన వైద్యప్రకటన తెల్పింది. ఆయనకింకా స్పృహ రలేదు.

నేటిసాయంత్రం శ్రీ రాజును పరీక్షించిన కేనడా వైద్యుడు థీయోడర్ రాస్‌మూసెన్ శ్రీ రాజు పరిస్థితిలో గత మూడురోజుల నుండి స్వల్పమైన మరుగుదల కనిపిస్తున్నదని అది ఎక్కువగా లేనప్పటికీ ఆశ్చర్యంగా కనిపిస్తున్నదని, ఈ దశలో ఏ కొద్ది మరుగుదల కనబడినా దైర్యాన్ని యిస్తుందని, అయినా ఆయన పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నదని తెల్పారు. కాళ్ళలో స్వల్పమైన కదలిక కనబడుతున్నదని ఆయన చెప్పారు.

ఈ వైద్యుడు రేపు ఇక్కడనుండి ఢిల్లీ వెళ్తారు ఢిల్లీనుండి న్యూజీలాండ్ వెళ్తారు.

భోషా సందర్శనం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 23: నేడు భారత ప్రభుత్వంలో కుమ్మక్కు నిర్మూలనా పనుల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ పి.ఎస్.భోషా బోయిగూడలోని సంజీవి క్లినిక్‌ను సందర్శించారు.

ఆయనవెంట ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సివిల్ సర్జన్ (కుమ్మక్కు) వెళ్లారు.

అసిస్టెంటు డైరెక్టరు ఈ క్లినిక్‌లో చికిత్స పొందుతున్న రోగులను చూశారు. ఈ క్లినిక్‌లో జరుగుతున్న కృషిని ఆయన శ్లాఘించారు.

ఈ సందర్భంలో శ్రీటి.అంజయ్య ఎం.ఎల్.ఏ., మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి.అర్జున్‌కుమార్, కార్పొరేటర్ సభ్యుడు శ్రీ మహమ్మద్ అబ్దుల్లా శ్రీ పద్మనాభం పాజరై ఉన్నారు.

పాక్ భారత్ మైత్రి ప్రయోజనం

ఇరువురం ఒకరిని నమ్మితే వారు మనలను నమ్ముతారు, మనం ద్వేషిస్తే వారు ద్వేషిస్తారు. మనం ప్రేమిస్తే వారు కూడా ప్రేమిస్తారు. నేడు ప్రపంచంలో కొంతమంది, వాస్తవికమైన ప్రజాస్వామిక పద్ధతిలో శాంతి స్థాపనకు తీవ్రమైన కృషిచేస్తున్నవారి ప్రయత్నాలను భగ్నం చేస్తూ అగ్నిజ్వాలలను రేపుతున్నట్లు కనబడుతున్నది. 'అగ్నిలో అజ్యం పోసినట్లు'అనే సామెతకు మనం మన ఆలోచనలు, చేతలు, మాటలలో గతంలో కన్నా ఎక్కువ ప్రాముఖ్యతనివ్వాల్సి ఉన్నదని నేను భావిస్తున్నాను. 'అగ్ని లేకుండా ఆజ్యాన్ని' ఎక్కువగా పోసినప్పుడే శాంతిని చిరస్థాయిగా నిలబెట్టగల ఆశలు నెరవేరే అవకాశం మరింత ఎక్కువగా ఉంటుంది.

ఈ ఉద్దేశాలతో నేను ఏప్రిల్ ప్రారంభంలో నా అంతట నేను పాకిస్తాన్‌కు సుహృద్భావయాత్ర జరిపాను. భారత్, పాకిస్తాన్ దేశాలు ఈ ఉద్దేశాలకు అంటీ పెట్టుకునిఉంటే మానవాళికంతటికీ అత్యంత విశిష్టంగా ఉన్న వర్గంలో సుమారు 60కోట్ల మంది నివసిస్తున్న ఈ విశాల ఉప ఖండంలో ఒక నూతన శకం ప్రారంభం కాగలదని, మన ఉభయ దేశాల మధ్య ఉన్న సమస్యలను స్నేహపూర్వకమైన సంప్రతింపులతో పరిష్కరించుకొనవచ్చునని మన ఉభయ రాజ్యాలు సుస్నేహసంబంధాలకల ఇరుగుపొరుగు రాజ్యాలుగా మనగలవని నా దృఢవిశ్వాసం. ఈ కొత్త శకం మన ఉభయ దేశాలకు మేలు చేకూర్చుటమే కాకుండా ప్రజాస్వామ్యానికి, ప్రపంచ శాంతికి కూడా తప్పక మేలు చేస్తుంది.

దురదృష్టవశాత్తు నేడు భారత, పాకిస్తాన్‌ల్లో కొన్ని వర్గాల వారి మధ్య కొన్ని పరస్పర సమస్య విషయంలో ఒకరియందు మరొకరికి ద్వేషం అపనమ్మిక, అనాహనలేమి కనబడుతున్నాయి. ఈ సమస్యలలో కొన్ని నిజమైనవి. కొన్ని వార్తాపత్రికలు అతిశయోక్తులతో పెంచి పెద్దవి చేసినవి. ఉభయ దేశాలను తీవ్రమైన అపార్థాలు, ఇడుములకు గురి చేస్తున్న రెండు ముఖ్యాంశాల విషయంలో పాకిస్తాన్ ఏమని భావిస్తున్నదీ తెలుసుకోవాలనే ఉత్కంఠతో ప్రేరేపించగా నేను పాకిస్తాన్‌ను సందర్శించటం ఇది మూడోసారి ఆ రెండు ముఖ్యాంశాలు ఇవి :— (1) అల్పసంఖ్యాకుల సమస్య (2) కాశ్మీరు సమస్య.

ఆయూబ్‌తో చర్చలు

మార్చిలో ఒకప్పుడు నేను ఉభయ దేశాలలోని 'వ్యక్తులు, విషయాల' గూర్చి స్నేహపూర్వకతతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకోవటానికి పాక్ అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ ఆయూబ్‌ఖాన్‌ను సందర్శించగోరి ఆయన అనుమతిని వేడాను. ఆయన ఎంతో దయతో నా అభ్యర్థనను అంగీకరించారు. 1964 ఏప్రిల్ 13వ తేదీన నేను రావల్పిండి వెళ్ళాను. అయితే నేను మొదట నా ఈ పర్యటనలోని ముఖ్యోద్దేశపరిమితో మన ప్రభుత్వానికి చెప్పాను. అక్కడ నేను రెండు రోజులు ఉన్నాను. నేను పేర్కొన్న రెండు సమస్యలపై ఆయనతో రెండు సార్లు మాట్లాడాను. ఆయన నాతో ఎటువంటికల్లా కపటం లేకుండామాట్లాడారు.

నేను ఇదివరలో 1959 ఫిబ్రవరిలో శ్రీ ఆయూబ్‌ఖాన్‌ను చూసినప్పుడు ఆయన ఎలా ఉన్నారో ఈ సారికూడా ఆయనకు మన యందు సుహృద్భావం ఉన్నట్లు, మనదేశంలో గాఢమైన స్నేహసంబంధాలను ఏర్పరచుకోవాలని ఆయన మనసారా వాంఛిస్తున్నట్లు తెలుసుకుని నేను చాలా సంతసించాను. భారత్ పాకిస్తాన్‌లు త్వరలో ఇరుగు పొరుగు మిత్ర రాజ్యాలుగా నిండగలవని, అది ఉభయులకు మేలొనరించగలదని ఆశిస్తున్నట్లు ఆయన పలుమార్లు ప్రకటించారు. లాహోరు, రావల్పిండి, పెషావరులో నేను మాట్లాడిన అనేకులు కూడా పాకిస్తాన్‌లో భారత్ పట్ల సుహృద్భావం అనల్పంగా ఉన్న అభిప్రాయాన్ని నాకు కల్గించారు. భారత్‌లో కూడా పాకిస్తాన్‌పట్ల ఇటువంటి స్నేహభావం సుహృద్భావం తక్కువగా లేవని, ప్రధాని అనేకసార్లు వాటిని బహిరంగంగా ప్రకటించియున్నారని నేను ఫీల్డ్‌మార్షల్ ఆయూబ్‌ఖాన్‌కు హామీ ఇచ్చాను. అయితే ఇరు పక్షాలలో మంటలు రేపుతున్నవారు కొందరు ఉన్నారని, వారు మన లక్ష్య సాధనకు అవాంతరం కల్గిస్తారని నేను చెప్పాను.

ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లో దానికి ఆనుకుని ఉన్న భారత ప్రాంతాలు కొన్నిటిలో అల్పసంఖ్యాకులు విపరీతమైన బాధలకు గురి కావటం దురదృష్టకరమని మేము అంగీకరించాం. ఈ సంఘటనలు గర్హనీయమైనవి, క్షమింపరానివి. దురదృష్టకరమైనవి. అయినప్పటికీ రెండు వేపులా వార్తా పత్రికలు, కొన్ని మత సంస్థలు ఈ ప్రాంతాలలో చెలరేగిన మతకలహాలను గురించి విపరీతమైన అతిశయోక్తులను ప్రచారంచేసి, జన సమూహాలు మతాభిమానాలను రెచ్చగొట్టి ద్వేషాన్ని రగుల్కొలిపి ఉండవచ్చునని మేము ఉభయులం భావించాం. భారత్ పాకిస్తాన్ రెండు రాజ్యాలకు పరిశీలకుల బృందాలు ఉండాలని నేను సూచించాను. అయితే వారు విదేశాలనుండి వచ్చిన సైనిక పరిశీలకులు కాకూడదు. మనదేశాల వారితోనే—సైన్యం, పోలీసు, పౌర ఉద్యోగాలు,విద్యాశాఖ ఉద్యోగాలు నున్నగు వాటినుండి పదవీ విరమణ కావించిన నాబోటి వారితో ఈ పరిశీలకుల బృందాలను ఏర్పాటు చేయాలి. ఈ బృందాలను అల్పసంఖ్యాకుల ధోరణిని తెలుసుకోవటానికి వారి మధ్య స్వేచ్ఛగా తిరుగాడనివ్వాలి. మతసామరస్యాన్ని అందోళన కల్గించే ఎటువంటి విషయాలు జరిగినా తక్షణం చర్యనుతీసుకునే అధికారాన్ని పరిశీలకులకు ఇవ్వాలి. ఎక్కడైనా మతద్వేషం పెడరూపితే దానిని మొగ్గలోనే త్రుంచి వేయటానికి, అది వ్యాపించకుండా అరి కట్టడానికి వారు సాయపడగలరు. ఈ సూచన పరిశీలించదగునని అధ్యక్షుడు భావించారు. అస్సాం నుండి వంపివేయబడిన వారి విషయంలో మన ఉభయుల వివరణ సంఘాలపై ఒక విదేశీ న్యాయమూర్తిని నియమించే సూచనను నేను గట్టిగా తిరస్కరించాను. అటువంటి సూచన మాసాన్యార్థ భావాధికారంతో కలుగచేసుకోవటమే నని నేను నొక్కి చెప్పాను. ఈ సూచనను గూర్చి మళ్లా ప్రస్తావించవద్దని నేను కోరాను.

జనరల్ కరియప్ప

[మాజీ సైన్యాధిపతి]

పాక్ అపోహలు

పాకిస్తాన్‌లో నేను మాట్లాడిన అనేక మంది ముఖ్యులు మనస్సులో భారత్‌లో కొందరు పాకిస్తాన్‌ను 'ప్రధాన శత్రువు' గాను, మనదేశంపై దురాక్రమణజరిపి, మన ప్రాంతంలో వేలాది చదరపు మైళ్లను తన ఆధీనం చేసుకున్న చైనాను ద్వితీయ శత్రువుగా పరిగణిస్తున్నారనే ఉన్నట్టు లోచింది. ప్రతి చోటా అటువంటి వ్యక్తులు కొందరి పేర్లను వారు పేర్కొన్నారు. మనదేశంలో అధిభంగా మాట్లాడుతున్న వారిని అధికారులు పుంద లించటం లేదు కాబట్టి వారిని అధికారులు సమర్థిస్తున్నారని, భారత్ పక్కన మరి రాజ్యాలనుండి ఆయుధ సహాయాన్ని తెచ్చుకోవటం ముఖ్యంగా 'ప్రధానశత్రువు'ను ఎదుర్కోవటానికేనని భావిస్తున్నట్లు అక్కడి వారు నాకు చెప్పారు. అందుకని వారు పొరుగు రాజ్యాలు మనకిస్తున్న ఆయుధ సహాయంవల్ల నిరసన తెలియచేస్తున్నారు. భారత్‌ను పాకిస్తాన్ ప్రధాన శత్రువుగా భావిస్తున్నవారు పాకిస్తాన్‌లో కొందరున్నట్లు భారత్‌లో కూడా అనుకుంటున్నారని నేను నూచించాను. ఇటువంటి 'ఉనుసుపోక మాటల'ను ఉభయులు కట్టిపెట్టాలి, ఈ పని తొందరగ జరగాలి.

కాశ్మీరు విషయంలో నేను యుద్ధ విరమణజరిపి దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఇప్పుడు స్థైబుస్థైట్ ఆలోచించరాని విషయమని, అందువల్ల దానిని గురించి మాట్లాడ వలదని నేను ప్రతిచోటా అభ్యర్థనచేస్తూ వచ్చాను. మన వాక్య పేరణను గూర్చి నిరవధికంగా మాట్లాడుకుంటూపోతే మన దేశంలోని దరిశాపు 5 కోట్ల ముస్లిమ్ భద్రతకు సంకేతానికి కీను వాటిల్లుతుందని నేను చెప్పాను. ఈ చర్చలోని కొన్ని ఇతర అంశాలను నేను బహిరంగ పరచటం సముచితం కాదు. వాటిని నేను ఢిల్లీలోని ఉన్నతాధికారులకు వెల్లడించేశాను.

రావల్పిండిలో నేను రెండు రోజులు ఉన్నాను. ఆ సమయంలో పెషావర్ ఉత్తర కొసవరకు పాక్—ఆఫ్ఘన్ సరిహద్దువరకు వెళ్లే అవకాశం నాకు లభించింది. నేను వార్పాక్‌లోని కొత్త 'డాం'ను, ఆ ప్రాంతంలోని విస్తృత ఇరిగేషన్, జల విద్యుత్ ప్రాజెక్టులను సమీపాన శిఖరాల అభివృద్ధి మున్నగు విశేషాలను చూశాను. లాహోరు, పెషావర్, రావల్పిండిల్లో నాకు సర్వతోముఖాభివృద్ధి జరుగుతున్న నిదర్శనం కనబడింది. రావల్పిండిలో నేను ఇస్లామాబాద్ నూతన పాడను సందర్శించాను. ఈ పాట నిర్మాణం ప్రారంభమై సరిగ్గా రెండేళ్లు దాటింది. ఇప్పటికిది సగంవరకు పూర్తి అయింది. పూర్తికాగానే ఇది బ్రహ్మాండమైన నగరంగా తయారవుతుంది.

ఇవన్నీ చూశాక మన ఉభయదేశాల ప్రజలు స్వేచ్ఛగా సరిహద్దులను దాటి తమ మిత్రులను కలుసుకోలేక పోవటం ఎంత దురదృష్టం అని నాకు అనిపించింది. అయితే ఉభయదేశాలు సాధిస్తున్న అపూర్వమైన అభివృద్ధిని చూసే వారు అనేకులు ఉన్నమాట నిజమే.

విశ్వశాంతికి భరోసా

మన ఉభయదేశాలు త్వరలో మంచి మిత్రులు కావటం మనదేశ జనాభా సుమారు 50 కోట్లకు, పాకిస్తాన్ జనాభా 10 కోట్లకు ప్రపంచం జనాభా సుమారు 300 కోట్లకు జరిగిన తక్షణం చర్యనుతీసుకునే అధికారాన్ని పరిశీలకులకు ఇవ్వాలి. ఎక్కడైనా మతద్వేషం పెడరూపితే దానిని మొగ్గలోనే త్రుంచి వేయటానికి, అది వ్యాపించకుండా అరి కట్టడానికి వారు సాయపడగలరు. ఈ సూచన పరిశీలించదగునని అధ్యక్షుడు భావించారు. అస్సాం నుండి వంపివేయబడిన వారి విషయంలో మన ఉభయుల వివరణ సంఘాలపై ఒక విదేశీ న్యాయమూర్తిని నియమించే సూచనను నేను గట్టిగా తిరస్కరించాను. అటువంటి సూచన మాసాన్యార్థ భావాధికారంతో కలుగచేసుకోవటమే నని నేను నొక్కి చెప్పాను. ఈ సూచనను గూర్చి మళ్లా ప్రస్తావించవద్దని నేను కోరాను.

పాక్ అపోహలు

పాకిస్తాన్‌లో నేను మాట్లాడిన అనేక మంది ముఖ్యులు మనస్సులో భారత్‌లో కొందరు పాకిస్తాన్‌ను 'ప్రధాన శత్రువు' గాను, మనదేశంపై దురాక్రమణజరిపి, మన ప్రాంతంలో వేలాది చదరపు మైళ్లను తన ఆధీనం చేసుకున్న చైనాను ద్వితీయ శత్రువుగా పరిగణిస్తున్నారనే ఉన్నట్టు లోచింది. ప్రతి చోటా అటువంటి వ్యక్తులు కొందరి పేర్లను వారు పేర్కొన్నారు. మనదేశంలో అధిభంగా మాట్లాడుతున్న వారిని అధికారులు పుంద లించటం లేదు కాబట్టి వారిని అధికారులు సమర్థిస్తున్నారని, భారత్ పక్కన మరి రాజ్యాలనుండి ఆయుధ సహాయాన్ని తెచ్చుకోవటం ముఖ్యంగా 'ప్రధానశత్రువు'ను ఎదుర్కోవటానికేనని భావిస్తున్నట్లు అక్కడి వారు నాకు చెప్పారు. అందుకని వారు పొరుగు రాజ్యాలు మనకిస్తున్న ఆయుధ సహాయంవల్ల నిరసన తెలియచేస్తున్నారు. భారత్‌ను పాకిస్తాన్ ప్రధాన శత్రువుగా భావిస్తున్నవారు పాకిస్తాన్‌లో కొందరున్నట్లు భారత్‌లో కూడా అనుకుంటున్నారని నేను నూచించాను. ఇటువంటి 'ఉనుసుపోక మాటల'ను ఉభయులు కట్టిపెట్టాలి, ఈ పని తొందరగ జరగాలి.

కాశ్మీరు విషయంలో నేను యుద్ధ విరమణజరిపి దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఇప్పుడు స్థైబుస్థైట్ ఆలోచించరాని విషయమని, అందువల్ల దానిని గురించి మాట్లాడ వలదని నేను ప్రతిచోటా అభ్యర్థనచేస్తూ వచ్చాను. మన వాక్య పేరణను గూర్చి నిరవధికంగా మాట్లాడుకుంటూపోతే మన దేశంలోని దరిశాపు 5 కోట్ల ముస్లిమ్ భద్రతకు సంకేతానికి కీను వాటిల్లుతుందని నేను చెప్పాను. ఈ చర్చలోని కొన్ని ఇతర అంశాలను నేను బహిరంగ పరచటం సముచితం కాదు. వాటిని నేను ఢిల్లీలోని ఉన్నతాధికారులకు వెల్లడించేశాను.

రావల్పిండిలో నేను రెండు రోజులు ఉన్నాను. ఆ సమయంలో పెషావర్ ఉత్తర కొసవరకు పాక్—ఆఫ్ఘన్ సరిహద్దువరకు వెళ్లే అవకాశం నాకు లభించింది. నేను వార్పాక్‌లోని కొత్త 'డాం'ను, ఆ ప్రాంతంలోని విస్తృత ఇరిగేషన్, జల విద్యుత్ ప్రాజెక్టులను సమీపాన శిఖరాల అభివృద్ధి మున్నగు విశేషాలను చూశాను. లాహోరు, పెషావర్, రావల్పిండిల్లో నాకు సర్వతోముఖాభివృద్ధి జరుగుతున్న నిదర్శనం కనబడింది. రావల్పిండిలో నేను ఇస్లామాబాద్ నూతన పాడను సందర్శించాను. ఈ పాట నిర్మాణం ప్రారంభమై సరిగ్గా రెండేళ్లు దాటింది. ఇప్పటికిది సగంవరకు పూర్తి అయింది. పూర్తికాగానే ఇది బ్రహ్మాండమైన నగరంగా తయారవుతుంది.

ఇవన్నీ చూశాక మన ఉభయదేశాల ప్రజలు స్వేచ్ఛగా సరిహద్దులను దాటి తమ మిత్రులను కలుసుకోలేక పోవటం ఎంత దురదృష్టం అని నాకు అనిపించింది. అయితే ఉభయదేశాలు సాధిస్తున్న అపూర్వమైన అభివృద్ధిని చూసే వారు అనేకులు ఉన్నమాట నిజమే.

విశ్వశాంతికి భరోసా

మన ఉభయదేశాలు త్వరలో మంచి మిత్రులు కావటం మనదేశ జనాభా సుమారు 50 కోట్లకు, పాకిస్తాన్ జనాభా 10 కోట్లకు ప్రపంచం జనాభా సుమారు 300 కోట్లకు జరిగిన తక్షణం చర్యనుతీసుకునే అధికారాన్ని పరిశీలకులకు ఇవ్వాలి. ఎక్కడైనా మతద్వేషం పెడరూపితే దానిని మొగ్గలోనే త్రుంచి వేయటానికి, అది వ్యాపించకుండా అరి కట్టడానికి వారు సాయపడగలరు. ఈ సూచన పరిశీలించదగునని అధ్యక్షుడు భావించారు. అస్సాం నుండి వంపివేయబడిన వారి విషయంలో మన ఉభయుల వివరణ సంఘాలపై ఒక విదేశీ న్యాయమూర్తిని నియమించే సూచనను నేను గట్టిగా తిరస్కరించాను. అటువంటి సూచన మాసాన్యార్థ భావాధికారంతో కలుగచేసుకోవటమే నని నేను నొక్కి చెప్పాను. ఈ సూచనను గూర్చి మళ్లా ప్రస్తావించవద్దని నేను కోరాను.

పాక్ అపోహలు

పాకిస్తాన్‌లో నేను మాట్లాడిన అనేక మంది ముఖ్యులు మనస్సులో భారత్‌లో కొందరు పాకిస్తాన్‌ను 'ప్రధాన శత్రువు' గాను, మనదేశంపై దురాక్రమణజరిపి, మన ప్రాంతంలో వేలాది చదరపు మైళ్లను తన ఆధీనం చేసుకున్న చైనాను ద్వితీయ శత్రువుగా పరిగణిస్తున్నారనే ఉన్నట్టు లోచింది. ప్రతి చోటా అటువంటి వ్యక్తులు కొందరి పేర్లను వారు పేర్కొన్నారు. మనదేశంలో అధిభంగా మాట్లాడుతున్న వారిని అధికారులు పుంద లించటం లేదు కాబట్టి వారిని అధికారులు సమర్థిస్తున్నారని, భారత్ పక్కన మరి రాజ్యాలనుండి ఆయుధ సహాయాన్ని తెచ్చుకోవటం ముఖ్యంగా 'ప్రధానశత్రువు'ను ఎదుర్కోవటానికేనని భావిస్తున్నట్టు అక్కడి వారు నాకు చెప్పారు. అందుకని వారు పొరుగు రాజ్యాలు మనకిస్తున్న ఆయుధ సహాయంవల్ల నిరసన తెలియచేస్తున్నారు. భారత్‌ను పాకిస్తాన్ ప్రధాన శత్రువుగా భావిస్తున్నవారు పాకిస్తాన్‌లో కొందరున్నట్టు భారత్‌లో కూడా అనుకుంటున్నారని నేను నూచించాను. ఇ

వేంకటేశ్వర యూనివర్సిటీ:

పి. యు. సి. ఫలితాలు

తిరుపతి, మే [illegible]: గత మార్చి-ఏప్రిల్ మాసాలలో జరిపిన వేంకటేశ్వర యూనివర్సిటీ పరీక్షలలో క్రింది నంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

త్రిపరీక్షలో ఉత్తీర్ణులు

